విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

మంగళవారం 22 అక్టోబరు 2024 8 పేజీలు

వీధి విక్రయదారులకు బోనస్ ఇవ్వాలి : జి.కోటేశ్వరరావు

వివరాలు 2 లో ...

సాగుభూమికి పట్టాలు ఇవ్వాలి

వివరాలు 4 లో ...

పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన సాయిబాబా

వివరాలు 8 లో ...

అందరికీ ఇళ్లు!

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: అందరికీ ఇళ్ళు అనేది కేవలం నినాదంగానే ఉండిపోకుండా నిజం చేసేలా విజనరీ లీడర్లు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రణాళికలు రూపొందిస్తున్నారని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం గుంటూరులో ఓ హెూటల్ లో జరిగిన ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ్, ఏడబ్ల్యుఏఏఎస్ (ఆవాస్) ప్లస్ 2024 యాప్ పై జరిగిన రీజనల్ లెవల్ వర్క్ షాపు, కెపాసిటీ బిల్డింగ్ మిగతా 2 లో ...

మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు

పింగళి వెంకయ్య పేరు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : బందరు ప్రభుత్వ కళాశాలకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జాతీయ పతాక రూప శిల్పి, బందరు ప్రాంత వాసి పింగళి వెంకయ్య పేరు పెట్టడంపై సీఎం నారా చంద్రబాబు నాయుడుకు ఎంపీ వల్లభనేని బాలశౌరి కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. బందరు మెడికల్ కళాశాల స్థాపన నుండి, కళాశాల నిధుల మంజూరు కోసం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రిని పలుమార్లు కలిసి కేంద్ర ప్రభుత్వ వాటా నిధులు మంజూరు చేయించడం జరిగిందని, సదరు మెడికల్ కళాశాలకు ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, బందరు వాసి, మువ్వన్నెల జెండాను గాంధీజీ సూచనల మేరకు రూపొందించి జాతికి అందించిన మహానుభావుడు పింగళి వెంకయ్య పేరు పెట్టాలని అప్పటి రాష్ట్ర ప్రభుత్వాన్ని పలుమార్లు కోరినా గత ప్రభుత్వం నిర్లక్ష్యం మరియు స్థానిక రాజకీయ నాయకుల మిగతా 2 లో ...

పోలీస్ అమరవీరులకు నివాళి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పోలీస్ పెరెడ్ గ్రౌండ్స్‌లో అమరవీరుల స్తూపం వద్ద మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ పోలీస్ వ్యవస్థ లేకపోతే నేటి సమాజంలో పరిస్థితిని ఊహించలేమని, విధి నిర్వహణలో అనేక కష్టనష్టాలకోర్చి 24 గంటలు ప్రజల రక్షణ కోసం శ్రమిస్తున్న పోలీస్ సోదరులకు అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని రాష్ట్ర గనులు, మిగతా 2 లో ...

శాంతి భద్రతలు కాపాడటంలో

పోలీసుల సేవలు వెలకట్టలేనివి

పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

విశాలాంధ్ర-నరసరావుపేట : శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసుల సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని డాక్టర్ కోడెల శివ ప్రసాదరావు స్టేడియంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమంలో కలెక్టర్ మిగతా 2 లో ...

వలంటీర్లను విధుల్లోకి చేర్చుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : వలంటీర్లకు నెలకు రూ.10 వేలు వేతనం ఇచ్చి విధుల్లో తీసుకోవాలని మంచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఆంధ్రప్రదేశ్ వలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య, ఏఐవైఎప్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ లంకా గోవిందరాజులు సోమవారం డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఓ.ఎల్. రావుతో కలిసి కలెక్టరేట్‌లో మీ కోసం కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, డిఈఓకు వినతిపత్రం ఇచ్చారు. వలంటీర్స్ వ్యవస్థ కరోనా సమయంలో చేసిన పనులు కొనియాడారు. కరోనా రోగు లకు దగ్గరకు వెళ్లి వారికి ఔషదాలు, భోజనాలు తదితర సాయం చేసి, వారికి సేవ చేశారన్నారు. రాజీనామా చేసిన వలంటీర్లను తిరిగి విదుల్లో చేర్చుకోవాలని, పెండింగ్‌లో మిగతా 2 లో ...

విద్యార్థుల సమస్యలపై పోరాటం

విశాలాంధ్ర-మంగళగిరి : విద్యార్థుల సమస్యలు పరిష్కారంలో నిరంతరం పోరాటం చేస్తూ సమస్యలను పరిష్కరించడంలో ఏఐఎస్ఎఫ్ ముందుంటుందని గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ అన్నారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ నిర్మాణ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథులుగా పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య హాజరయ్యారు. ఈ సభకు ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి మత్తే అభిషేక్ అధ్యక్షత వహించారు. ముందుగా సీపీఐ కార్యాలయం వద్ద ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బందెల నాసర్ జీ మాట్లాడుతూ స్వతంత్ర పోరాటంలో పాల్గొని స్వతంత్రం కోసం పోరాడిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం పోరాటం చేస్తూ ఉండే సంఘం ఏఐఎస్ఎఫ్ మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

అందరికీ ఇళ్లు!

కార్యక్రమంలో మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేకుండా ఎవరు ఉండేందుకు వీలు లేదని ఆ క్రమంలో ప్రధాన మంత్రి అవాస్ యోజన గ్రామీణ పథకం ద్వారా గృహ నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నా యని తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రానున్న ఐదు సంవత్సరాల్లో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి స్వంత ఇల్లు నిర్మించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గృహనిర్మాణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి 26లక్షలు ఇళ్ళు కేటాయించిందని, వాటిలో ఇంతవరకూ 9లక్షలు గృహాలు పూర్తి అయ్యాయని, మరో 9లక్షలు ఇళ్ళు త్వరలో పూర్తిఅవు తాయని, మిగిలిన ఇళ్ళు పూర్తిచేయటాని కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి శైలేష్ కుమార్ సింగ్, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజాబాబు, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ చైర్మన్ తాతయ్య, రాష్ట్ర గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ డిప్యూటీ డైరెక్టర్ గవా ప్రసాద్, జార్ఖండ్ ఆర్డీపీ శ్రీనివాసన్, ఎమ్మెల్యే శ్రావణ కుమార్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ప్రతినిధులు, గృహనిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు.

మచిలీపట్నం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు
పింగళి వెంకయ్య పేరు

అది సాధ్యపడలేదని, అక్టోబరు 2వ తేదీన గాంధీ జయంతి సందర్భంగా సీఎం బందరు విచ్చేసినపుడు సభలో వారి దబుప్పికి తీసుకెళ్లగా ముఖ్యమంత్రి స్పందించి బందరు ప్రభుత్వ కళాశాలకు పింగళి వెంకయ్య మెడికల్ కళాశాలగా మార్పు చేయడానికి సుముఖత వ్యక్తపరచారని, తదనుగుణంగా సోమవారం జీఓ నెంబరు 132 ను వెలువరించడం, ప్రజా సమస్యలను నెరవేర్చడం పట్ల కూటమి ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు. అడిగిన వెంటనే బందర్ మెడికల్ కళాశాలకు పింగళి వెంకయ్య పేరు పెట్టినందుకు ఎంపి బాలశౌరి మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలిపారు.

పోలీస్ అమరవీరులకు నివాళి

భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఘన నివాళు లర్పించారు. రాష్ట్రంలో పోలీసు శాఖను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, రాష్ట్రంలో మంచి పోలీసింగ్ జరగాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారన్నారు. గత ప్రభుత్వంలో కొంత మంది రాష్ట్ర పరువు దిగజార్చారని, పోలీసులు ధైర్యంగా తలెత్తుకొని నిలబడేలా చేయడం ప్రభుత్వ కర్తవ్యం అన్నారు. ఎస్పీ ఆర్.గంగాధర రావు మాట్లాడుతూ ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణ కోసం అహర్నిసలు కష్టపడుతూ విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన మహనీయులు పోలీసులని కొనియాడారు. పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ జిల్లా పోలీస్ గ్రౌండ్స్ నుండి లక్ష్మీ టాకీస్ వరకు పోలీసులు నిర్వహించిన ర్యాలీకి మంత్రి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. లక్ష్మీ టాకీస్ వద్ద మానవహారం నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, స్థానిక ప్రముఖ నాయకులు బండి రామకృష్ణ పోలీస్ అమరవీరులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీగా పదోన్నతి పొందిన ఎస్‌విడి ప్రసాద్, డిఆర్ కె. చంద్రశేఖర రావు, ఆర్డీఓ కె. స్వాతి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటం

అన్నారు. 88 సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నాటి నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై పోరాడుతూనే ఉన్నారు. పూర్వ ఏఐఎస్ఎఫ్ నాయకులు, ప్రస్తుత నియోజకవర్గ సీపీఐ సహాయ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే పోరాటపటిమను కలిగి ఉండాలన్నారు. తమ హక్కులను విద్యార్థులు పోరాడి సాధించుకోవాలని యార్లగడ్డ అన్నారు. సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి కాశయ్య పలు గేయాలను ఆలపించారు. ఈ నెల 25, 26 తేదీలలో జరగనున్న గుంటూరు జిల్లా నిర్మాణ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. సభ అనంతరం నియోజకవర్గ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా మత్తె అభిషేక్, ఆళ్ళమూడి హనోక్ బాబులను ఎన్నుకున్నారు. ఈ సభలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శశి, ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు ఆళ్ళమూడి హనోక్ బాబు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, నియోజకవర్గ సహాయ కార్యదర్శి సాయి దినేష్, కోశాధికారి, ఆదిత్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వీధి విక్రయదారులకు బోనస్ ఇవ్వాలి

సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : వీధి విక్రయదారులకు ఆర్థిక సాయం చేసి, బుడమేరు ముంపులో విశేష సేవలు అందించిన పారిశుధ్య కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి జీ.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. వీధి విక్రయదారులకు ఆర్థిక సాయం, బుడమేరు పారిశుధ్య కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని కోరుతూ నగర ఏఐటీయూసీ నాయకులతో కలిసి కోటేశ్వరరావు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రకు సోమవారం మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల వచ్చిన బుడమేరు ముంపుతో నగరం లోని 32 డివిజన్లు జలదిగ్బంధమయ్యాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన వీధి విక్రయదారులను ఆర్థికంగా ఆదుకుంటుందని సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించినట్లు గుర్తుచేశారు. గతంలో హుద్‌హుద్ తుఫాన్ వచ్చినప్పుడు విశాఖప ట్నంలో నష్టపోయిన తోపుడుబండ్లపై వ్యాపారాలు చేసుకునే జీవించే చిరు వ్యాపారు లను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరికి రూ. 10 వేలు ఆర్థిక సాయం చేశారని అన్నారు. ఇటీవల విజయవాడ నగరంలో బుడమేరు ముంపుతో నష్టపోయిన చిరు వ్యాపారులు తమ తోపుడు బళ్ళు కోల్పోయారని, పళ్ళు, పువ్వులు, కూరగాయలు, పచ్చి సరుకు, ఇతర వస్తువులతో పాటు సర్వం కోల్పోవటం జగమెరిగిన సత్యమన్నారు. కానీ వారిని నేటి వరకు ఏ ఒక్కరూ ఆదుకోలేదని, ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం, నగరపాలక సంస్థ ద్వారా నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అదే విధంగా బుడమేరు ముంపులో ప్రజలు అంటు రోగాలు బారిన పడకుండా రేయింబవళ్లు సేవలందించిన పారిశుధ్య కార్మికులకు ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలని కమిషనర్ కోరారు. వరద ముంపుకు గురైన 32 డివిజన్లలో నేటికీ పారిశుధ్య కార్మికులు తమ సేవలను అందిస్తూనే ఉన్నారని, వారి సేవలను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించి నగరాన్ని ఆరోగ్యంగా ఉంచాలని సూచించారు. రెక్కాడితే కాని డొక్కాడని వీధి విక్రయ దారులు, నగరాన్ని ఆరోగ్యంగా ఉంచటంలో కీలకపాత్ర పోషిస్తున్న పారిశుధ్య కార్మికుల శ్రమను గుర్తించి ఆదుకోవటం మానవతా ధర్మమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష, కార్యదర్శులు కేఆర్.ఆంజనేయులు, మూలి సాంబశివరావు, వీధి విక్రయదారుల కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, నాయకులు సీహెచ్‌వీప్‌వీ మారుతీరావు, ఎక్కిలి కృష్ణ, కుమార్, భీమారావు, మల్లేశ్వరి, దివ్య, ఏఐవైఎఫ్ నగర నాయకులు లంకె సాయి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లను విధుల్లోకి చేర్చుకోవాలి

ఉన్న వేతనం విడుదల చేయాలని, సచివాలయాల వలంటీర్ల సమస్యలను పరిష్కరించాలని, అన్ని చోట్ల సచివాలయ సిబ్బంది హాజరు వేయించాలని కోరారు. గత ప్రభుత్వం తమ స్వలాభం కోసం వలంటీర్లను విధులకు వెళ్లొవద్దని చెప్పడంతో గత్యంతరం లేక వారు విధులనుండి విరమించుకున్నారు. కానీ కూటమి ప్రభుత్వం వలంటీర్లను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నెలకు వేతనం రూ. 10 వేలు, ఉద్యోగ భద్రత కల్పించాలని, మూడు నెలల నుండి పెండింగ్‌లో ఉన్న జీతాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వలంటీర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు.

పోలీసుల సేవలు వెలకట్టలేనివి

అరుణ్‌బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతినిత్యం సమయపాలన లేకుండా ప్రజా సేవలో నిమగ్నమయ్యే పోలీసు అధికారులు, సిబ్బందిని ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. తమ విధుల్లో భాగంగా ప్రాణాల ర్పించిన పోలీసు అమరవీరులకు సంస్మరణ వారోత్సవాలు నిర్వహించటం అభినందనీయమని, అమర పోలీసు వీరులకు ప్రతి ఒక్కరూ సెల్యూట్ చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరుల జ్ఞాపకార్థం సంస్మరణ దినోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో 26 మంది పోలీసులు ఉగ్రదాడిలో మరణించారని. పల్నాడు జిల్లాలో ఒక ఎస్సై, ఏడుగురు పోలీస్ సిబ్బంది మృతి చెందాలని, ఈ సందర్భంగా పోలీసు అధికారులు సిబ్బంది అమరవీరుల స్థూపం వద్ద పోలీస్ కవాతు నిర్వహించి సెల్యూట్ చేసినట్లు తెలిపారు. అమర పోలీసు వీరుల కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ, కలెక్టర్లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావుతో పాటు పల్నాడు జిల్లా ఏఎస్పి, డీఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మండలపరిషత్తు ఆధ్వర్యంలో ఆధార్ శిబిరం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: మండలపరిషత్తు అధికారుల ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుంచి ఆధార్ నమోదు ప్రత్యేక శిబిరం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సిహెచ్.చిన్నరాట్నాలు తెలిపారు. కార్యాలయ సమావేశమందిరం నందు జరిగే ఈ శిబిరం ప్రతిరోజూ ఉదయం 10గంటల నుంచి ఆరంభమవుతుందని, 25వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. ఈ సదుపాయాన్ని విస్సన్నపేట మండల ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఫెన్సింగ్ రాష్ట్రస్థాయి పోటీలకు జడ్పీ బాలికలు

విశాలాంధ్ర-గన్నవరం : చదువుతో పాటు క్రీడలపై ప్రతిభ సాధించారని హెచ్ యం జన్సీరాణి తెలిపారు. సోమవారం జడ్ పి హె స్కూల్ లో సమావేశం ఆమె మాట్లాడుతూ మా విద్యార్థులు ఫెన్సింగ్ లో రాష్ట్ర స్థాయిలో మనికొండ సాయి సత్య చిన్మయి అలాగే హ్యాండ్ బాలులో రాష్ట్ర స్థాయి లో ఎంపి క్కేయారు జి లోచన వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయమ ఉపాధ్యాయులు కె గీత,జి కృష్ణ ప్రియను ప్రధాన ఉపాధ్యాయురాలు ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చేతి వృత్తిదారుల సమస్యలపై పోరాటాలకు సిద్ధంకండి

విశాలాంధ్ర-విజయవాడ: చేతి వృత్తిదారుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని చేతివృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ జిల్లా చేతి వృత్తిదారుల విస్తృత సమావేశం సోమవారం స్థానిక విజయవాడ దాసరి భవన్‌లో యు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామాంజనేయులు మాట్లాడుతూ జనాభాలో 30 శాతం ప్రజలు 26 రకాల చేతి వృత్తులపై ఆధారపడి ఉన్నారని చెప్పారు. నవంబర్ ఒకటో తేదీన మైలవరంలో నిర్వహించనున్న ఎన్టీఆర్ జిల్లా చేతి వృత్తిదారుల సమైక్య ప్రథమ మహాసభని జయప్రదం చేయాలని కోరారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ చేతివృత్తుదారులను పెట్టుబడిదారీ వ్యవస్థలు అణగదొక్కుతున్నాయని చెప్పారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లంక దుర్గారావు, జిల్లా చేతివృత్తిదారుల సమాఖ్య కన్వీనర్ బుద్ధవరపు వెంకటరావు, చేతి వృత్తిదారుల సబ్ కమిటీ సభ్యులు తాడి పడియ్య, రాచాకుల శ్రీనివాసరావు, వెంకటయ్య, జే. నాగబాబు, జి. సుబ్బారావు, దోనేపూడి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ: బుడమేరు వరదలలో పారిశుద్ధ్యం మెరుగుపర్చేం దుకు రేయింబవళ్లు శ్రమించిన మున్సిపల్ కార్మికులకు ఒక నెల జీతం అదనంగా చెల్లించాలని ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం 6, 26వ డివిజన్‌లలో బ్రహ్మానంద రెడ్డి నగర్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికుల కోసం శ్రమిస్తున్న ఏఐటీయూసీ కార్మిక సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతున్నదని చెప్పారు. కార్మికులు సాధించుకున్న ప్రతి రాయితీలో ఏఐటీయూసీ కృషి ఉందని అన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలన్నారు. ఈ నెల 24వ తేది గురువారం గాంధీనగర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర మహాసభని జయప్రదం చేయాలని కోరారు. అలాగే 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు శానిటరీ కార్యాలయం వద్ద కూడా కార్నర్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్. ఆంజనే యులు, నాయకులు బుద్దె రాజా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు జెక్కి జేమ్స్, తుపాకుల నాగేశ్వరావు, తుపాకుల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రగతి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే సౌమ్య

విశాలాంధ్ర-నందిగామ: పల్లె ప్రగతి కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. పల్లెపండుగలో భాగంగా మండలంలోని అడవిరావులపాడు రూ. 20లక్షలు, లింగాలపాడులో రూ.25 లక్షలు, తక్కెళ్ళపాడులో రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ, ఊరూరా వేడుకగా జరిగిన పల్లె పండగ వారోత్సవాలు ముగిశా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు వారం రోజులపాటు కార్యక్రమాన్ని నిర్వ హించిందన్నారు. స్థానిక నేతలు, కూటమి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

వ్యాను ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-గన్నవరం : కేసరపల్లి గ్రామం వద్ద సోమవారం తెల్లవారు జామున రోడ్డు దాటుతున్న కృష్ణను వ్యాను ఢీకొనటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బుధవారం గ్రామానికి చెందిన కృష్ణ (55)గా పోలీసులు గుర్తించారు. గన్నవరం సిఐ శివప్రసాద్ కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ కాలనీలో మురుగు తొలగించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అవురుపూడి ఇందిరమ్మ కాలనీలో ఐదు నెలలుగా నిల్వ ఉన్న మురుగునీరు తొలగించి పారిశుధ్య పనులు చేపట్టాలని ఆ గ్రామపంచాయతీ కార్యదర్శి జగదీష్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. 18 ఏళ్ల క్రితం రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి గృహ నిర్మాణం చేపట్టి ఇంద్రమ్మ కాలనీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఆ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ కురవడంతో సిమెంట్ రోడ్డుపై నిలిచి ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్నాయని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితంకనబడలేదని పేర్కొంటూ మీకోసంలో అర్జీ ఇచ్చామని ఇందిరమ్మ కాలనీవాసులు తెలిపారు.

కృష్ణారావుపాలెంలో భారీ వర్షం

విశాలాంధ్ర-ఏ కొండూరు : మండలం లోని కృష్ణా రావు పాలెం పంచాయతీ పరిధిలోని మన్సింగ్ తండలో సోమవారం భారీ వర్షం కురిసింది. వర్షానికి తండాల్లో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. తండ ప్రజలు అవసరాలు గుర్తించి మెరుగు ఆయన డ్రైనేజీ సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టరు తండా ప్రజలు ముక్త కంఠంతో వేడుకుంటున్నారు.

జెడ్పీ పాఠశాలకు ఆర్ఓప్లాంట్

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ శ్రీ మండల కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ లో రూ.1.30 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను ఆ పాఠశాల పూర్వపు విద్యార్థి, ప్రముఖ వైద్యులు కార్డియాలజిస్ట్ డాక్టర్ తాతినేని గోపాలరావు సోమవారం ప్రారంభించారు. ఈ ప్లాంట్ కు నిధులు పూర్వపు విద్యార్థులతో పాటు ప్రవాస భారతీయులు మధుకర్ (పూర్వపు విద్యార్థి), మరొక ప్రవాస భారతీయులు శ్రేయోభిలాషి మండవ శేషగిరిరావు నిధులు సమకూర్చారు. ఈ కార్యక్రమంలో తాతినేని పూర్ణచంద్రరావు, మండవ (బుజ్జి)కోటేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు తాతినేని శరత్, గ్రామస్తులుతాతినేనిలీలాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నారాయణరావునగర్ కాలనీలో అగ్ని ప్రమాదం

విశాలాంధ్ర-చల్లపల్లి : స్థానిక నారాయణరావు నగర్‌లో సోమవారం దివ్వాంగుడైన సోమన వెంకన్నకు చెందిన పూరిల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వెంకన్న నివాస గృహం తాటాకు పైకప్పు కలిగిన పూరిల్లు పూర్తిగా కాలిపోయింది. అవనిగడ్డ అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు పూర్తిగా ఆర్పి నష్టం వివరాలు నమోదు చేసుకున్నారు. ప్రమాదంలో బాధితులకు రూ.లక్ష మేరకు నష్టం వాటిల్లినట్లు అంచనా.

శానిటేషన్‌పై శ్రద్ధ అవసరం : ఎమ్మెల్యే వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : శానిటేషన్‌పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ పి శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, పబ్లిక్ హెల్త్ డి.ఈ పాండురంగారావు, శానిటేషన్, రెవెన్యూ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి : లగడపాటి వేణుగోపాల్

విశాలాంధ్ర-గన్నవరం : నిరుద్యోగులకు 5 వేలు భృతి ఇవ్వాలని లగడపాటి వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమెండ్ చేశారు. సోమవారం రిటైర్డ్ ఉద్యోగుల కార్యాలయంలో విలేఖర్ల సమావేశంలో వేణుగోపాల్ మాట్లాడుతూ కృష్ణ గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీకి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానుఅని తెలిపారు. ప్రవేటు టీచర్లు లెక్చరర్లు కు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు నిరుద్యోగ భృతి కింద రూ.5 వేలు ఇవ్వాలని అసంఘటిత కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని 50 ఏళ్లు దాటిన తర్వాత రూ.5 వేలు పెన్షన్ ఇవ్వాలని మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి కఠినమైన చర్యలు తీసుకోవాలని సహజ వనరులు సంపద ప్రజలకు పూర్తిగా ఉండాలన్నారు.

భార్యను చంపేశాడు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మద్యానికి డబ్బులు ఇవ్వలేదని భార్యను హత్య చేసిన ఘటన సోమవారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం విజయవాడ కంసాలిపేటకు చెందిన నగీన(35) అదే ప్రాంతానికి చెందిన బాజీకి 10 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు సంతానం. బాజీ పెయింటింగ్ పనులు చేస్తున్నాడు. మద్యానికి బానిసై పనికి వెళ్లకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. సంపాదన లేకపోవడంతో నగీన సమోసాల తయారీ కేంద్రంలో పనికి వెళ్తుంది. ఇవ్వలేదని కోపంతో కత్తి తీసుకుని పీకకోసి పరారైయ్యాడు. సమచారం అందుకున్న టూటౌన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి, హత్య జరిగిన తీరును పరిశీలించారు. మృతురాలి సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులను శాఖాధిపతులే స్వయంగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కమిషనర్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. వాటిలో పన్నులు, అనధికార ఆక్రమణలు, సీసీ రోడ్ నిర్మాణం, తాగునీటి సరఫరా, దోబీ ఖానా వద్ద బడ్డీని తొలగింపు, కమ్యూనిటీ హాల్ తదితర అంశాలపై ఫిర్యాదులను కమిషనర్ స్వీకరించారు. ఎప్పుడు వచ్చిన సమస్యలు అప్పుడే ఎక్కడికక్కడ పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్, సీపీ ప్రసాద్, సీఈ శ్రీనాథ్‌రెడ్డి, రెవెన్యూ డిప్యూటీ కమిషనర్ సృజన, ఇంచార్జ్ సీఎంఓహెచ్ డా.సురేష్‌బాబు, ఎస్‌ఈలు పాల్గొన్నారు.

అధికారులంతా సమన్వయంతో పని చేయాలి

విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి డ్రోన్ షోలో లోపం లేకుండా చూసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. స్థానిక పున్నమిఘాట్ వద్ద బబ్బూరి గ్రౌండ్స్‌లో జరగనున్న డ్రోన్ షో ఏర్పాట్లను కమిషనర్ సోమవారం పరిశీలించారు. పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా చూసుకోవాలని, తాత్కాలిక మరుగుదొడ్లను ప్రజల సౌకర్యార్థం నిర్మించి ప్రదేశాల్లో పెట్టడమే కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి

విశాలాంధ్ర-ఘంటసాల: గోగినేనిపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న విద్యార్థులకు, ఉపాధ్యాయురాలు డి.ఎల్.వి.బిజిలిరాణి రూ.1,300తో 26 మంది విద్యార్థులకు లెక్కలు స్టడీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ స్టడీ మెటీరియల్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు చేతులమీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో పాటు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలుకల నివారణ చేపట్టండి

విశాలాంధ్ర-ఏ కొండూరు : సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలని ఏ ఏఓ షేక్ టిప్పు సుల్తాన్ రైతులకు తెలిపారు. మండలంలోని అన్ని ఆర్.బి.కె కేంద్రాల్లో మంగళవారం నుండి బ్రోమోడయోలోన్ ఎరుకల మందును ఉపయోగించి సామూహిక ఎలుకలనిర్మూలన కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలన్నారు.

వీరులపాడులో రెవిన్యూ సదస్సు

విశాలాంధ్ర-వీరులపాడు: భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ స్థాయిలోనే రెవిన్యూ సదస్సులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన నేపథ్యంలో మొదటిరోజు సదస్సును వీరులపాడు గ్రామంలో సోమవారం రెవిన్యూ సిబ్బంది గ్రామసభ ను నిర్వహించారు. ఈ గ్రామసభలో 7 అర్జీలు వచ్చినట్లు మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఎన్.సంధ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Srinivas Appa Rao Nagireddy S/o. Appa Rao Lakshmaiah Nagireddy (Old Name), resident of Flat No.501A, Ramarajya Nagar, Vidyadharapuram, Vijayawada Urban, NTR District, Andhra Pradesh. Changed my name from Srinivas Appa Rao Nagireddy S/o. Appa Rao Lakshmaiah Nagireddy (Old Name) to Nagireddy Vinayaka Bhavani Srinivas S/o. Nagireddy Appa Rao (New Name). Henceforth I am being called as Nagireddy Vinayaka Bhavani Srinivas S/o. Nagireddy Appa Rao (New Name) for all purposes.

CHANGE OF NAME

I, **MOHAMMED ZAREENA BEGUM** (Old Name), W/o. **Mohammed Zebare Abdul Rahiman**, Resident of Door No.42-10-12, Block No.61, Near Ganganamma Temple, Ajitsinghnagar, Vijayawada, Krishna District, Andhra Pradesh. I have changed my name as **ZAREENA BAGUM** (New Name) W/o. **Mohammed Zebare Abdul Rahiman**. Hereafter my name is known as **ZAREENA BAGUM** (New Name) W/o. **Mohammed Zebare Abdul Rahiman.**

NATIONAL CONSUMER DISPUTES REDRESSAL COMMISSION
Under the Consumer Protection Act, 2019
Upbhokta Nyay Bhawan'F'- Block, General Pool Office Complex, INA, NEW DELHI-110023
Telephone No.: 011-24608801-04
Fax No.: 011-24651505,
Email: ncdrc@nic(dot)in
Website: www.ncdrc.nic.in
Revision Petition No.1881/2023
(Against the order dated 19 May 2023 in Appeal Number A/69/2022 of the State Commission Andhra Pradesh)
Between:
Vempa Swarupa. ....Petitioner/Appellant
And
I.J.M. LINGAMANENI TOWNSHIP PVT. LTD. & ANR. ....Opposite Party/Respondent(s)
To,
Opp.Party/R-1:I.J.M. LINGAMANENI TOWNSHIP (P) LTD., REP. BY ITS MANAGER, (ADMIN), R/O. H.NO. 1-69/1, PLOT NO. 42 & 43, 1 3RD & 4TH FLOOR, KAVURI HILLS, PHASE-1, MADHAPUR, HYDERABAD - 500081.
Opp.Party/R-2:RAIN TREE PARK DWARAKA KRISHNA OWNERS WELFARE ASSOCIATION, REP. BY ITS PRESIDENT, RAIN TREE PARK, DWARAKA KRISHNA TOWNSHIP, OPPOSITE NAGARJUNA UNIVERSITY, PEDAKAKANI (M), GUNTUR DISTRICT-522509.
NOTICE
WHEREAS VEMPA SWARUPA., Vs. I.J.M. LINGAMANENI TOWNSHIP PVT. LTD. & ANR., has filed a Revision Petition No. 1881 of 2023 Against the order dated 19.05.2023 in Appeal No.69 of 2022 of the State Commission, Andhra Pradesh. The abovementioned Revision Petition is pending before the National Commission, New Delhi wherein you have been arrayed as Respondent.
WHEREAS this Commission has ordered vide order dated 27.09.2024 to effect service upon you by this Publication returnable on 15.01.2025.
NOW, THEREFORE, TAKE NOTICE that you are here by directed to appear before this Commission in person or through your counsel/authorised representative on 15.01.2025 at 10.30 a.m., failing which the Petition will be disposed of ex-parte on merits.
Dated this the 8th October, 2024.
SECTION OFFICER

ధాన్యం కొనుగోళ్లపై వీఏఏలకు అవగాహన

విశాలాంధ్ర-కంచికచర్ల: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పంట విక్రయించే రైతులకు కల్పించే ఆదనపు సౌకర్యంపై సోమవారం మండల ప్రజా పరిషత్ ఆఫీసులో పౌరసరఫరాల శాఖ అధికారులు, వ్యవసాయధికారులు, కంచికచర్ల వీరులపాడు మండలాల వీఏఏలకు అవగాహన కల్పించారు. పౌర సరఫరాల అసిస్టెంట్ మేనేజర్ జయప్రద మాట్లాడుతూ ప్రభుత్వం తాజాగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ధాన్యం సేకరణ అవసరమైన గోనెసంచులు ఉచితంగా ఇస్తున్నారు. ధాన్యం ధర క్వింటాల్‌కు 75 కిలోలకు సాధారణ రకం అయితే రూ 2300, రూ.1725. ఏ గ్రేడు రూ.2320, రూ.1740 ఇస్తారన్నారు. పంట కొనుగోలు కరపత్రాలను కంచి కచర్ల తహశీల్దార్ జాహ్నవి, వీరులపాడు తహశీల్దార్ హుస్సేన్, పౌరసరఫరాల టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ జయప్రద, పౌరసరఫరాల డిప్యూటీ తహశీల్దార్ సుమతి, అగ్రికల్చర్ ఏవో పాల్గొన్నారు.

సాగుభూమికి పట్టాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తిరువూరు : నియోజకవర్గం బంజర సాగు భూములకి పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.కే.నాగుల్ మీరా ఆధ్వర్యంలో ఆర్డీవో కే మాధురికి సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వ్యవసాయక కార్మిక సంఘ ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వర మాట్లాడుతూ 30 ఏళ్లుగా బంజర భూములు సాగుచేస్త వ్యవసాయం చేస్తూ జీవనాన్ని గడుపుతున్న వారికి భూములపై సాగుహక్కు చట్టం ద్వారా పట్టాలు ఇవ్వాలని కోరారు. సాగుహక్కు పట్టా ఉండటంతో వ్యవసాయ కూలీలు వ్యవసాయం చేసేటప్పుడువచ్చే నష్టాన్ని అంచనా వేయవచ్చని, అలాగే రుణాలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పల్లె పండుగ కార్యక్రమం ఉపాధి నిధులతో కేటాయిస్తున్న పనుల్లో కాం ట్రాక్టర్లు, యంత్రాలతో పనులు చేయించకుండా ఉపాధి కూలీలతోనే పనులు చేయించేలా చూడాలని అన్నారు. కేంద్రం నుండి వచ్చిన ఉపాధి హామీ నిధులు ఎక్కువ మొత్తం మైటీరియల్ కాంపోనెంట్‌కి కేటాయించకుండా ఉపాధి కూలీలకు పనులు కల్పించే లేబర్ కాంపోనెంట్ కి నష్టం జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, సహాయ కార్యదర్శి షేక్ సుభాని, మాగంటి వెంకటి, పెనుగొండ కృష్ణయ్య, వేముల పుల్లయ్య, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల యోధుడు ప్రొఫెసర్ సాయిబాబుకు న్యాయవాదుల నివాళి

విశాలాంధ్ర-మైలవరం : ప్రజాకవి, మేధావి, ప్రఖ్యాత మానవ హక్కుల యోధుడు జి.ఎన్.సాయిబాబుకు మైలవరం బార్ అసోసియేషన్ న్యాయవాదులు సోమవారం అసోసియేషన్ హాల్‌లో నివాళి అర్పించారు. తొలుత ఆయన చిత్రపటానికి సీనియర్ న్యాయ వాదులు పివి శేషగిరిరావు, పజ్జూరు రామకృష్ణ పూలమాల అలంక రించగా, న్యాయవాదులు ప్రసంగిస్తూ ప్రొఫెసర్ సాయిబాబాను ఉపా చట్టం కింద అరెస్టుచేసి తొమ్మిదేళ్లు బెయిలు లేకుండా నిర్బంధించడం చాలా దారుణమని అన్నారు. సాయిబాబా తల్లి మరణించిన చూసుకో వటానికి అవకాశం ఇవ్వ కుండా, అదేవిధంగా జైల్లో ఎటువంటి వైద్యం అందించకుండా, అసలే దివ్యాంగులైన సాయిబాబుకును మరింత మానసికంగా కుంగదీసి సుమారు 9 నెల క్రితం జైలు నుంచి విడుదల చేశారు. ప్రొఫెసర్ సాయిబాబు ఆరోగ్యం మరింత క్షీణించి ఇటీవల అకాల మరణం చెందటం వారి ఉద్యమ దీక్షనుకు న్యాయవాదులు సంఘీభావం ఉంటుందని తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏడీ ప్రసాద్ వీటి కిషోర్, కమిటీ మానవ హక్కుల కన్వీనర్ రావూరి రమేష్‌బాబు న్యాయవాలు ఎస్‌వి కే సత్యనారాయణరావు, బుద్ధవరపు వెంకటరావు, మధు ఆంజనేయులు, జి శ్రీనివాసరావు, ఎం శరత్ బాబు, ఎం తనూజ్ఞ తదితరులు ప్రొఫెసర్ సాయిబాబుకు నివాళులర్పించారు.

విద్యాలయ ఆయాలపై రాజకీయ కక్షలు తగవు

విశాలాంధ్ర-గంపలగూడెం : ప్రభుత్వ పాఠశాలల్లో ఆయాలుగా పనిచేస్తున్న మహిళలపై రాజకీయ కక్షలు తగవని ఆయాల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎం.త్యాగరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. గంపలగూడెం మండలంలో ప్రభుత్వ విద్యాలయ ఆయాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. మండలవ్యాప్తంగా పదేళ్లుగా విధులు నిర్వర్తిస్తున్న సుమారు 60మంది మహిళల ఇప్పటికే తొలగించినట్లు ఆరోపించారు. విధుల నుంచి తొలగించిన వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవటంతోపాటు అందరికీ గుర్తింపు కార్డులు, పని భద్రత, రెండు జతల యూనిఫాం దుస్తులు అందజేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.102 ప్రకారం, నెలకు రూ.11,500లు వేతనంగా అందించాలని కోరారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద తమ డిమాండ్లు పరిష్కరించాలంటూ నిరసన ప్రదర్శన చేసి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయనతోపాటు వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి షేక్ నాగుల్‌మీరా, ఏఐటీయూసీ తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా(కార్పెంటర్), బి.లక్ష్మి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

విశాలాంధ్ర-గన్నవరం : అమరవీరుల త్యాగాలు మరువలేనివని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరవు అన్నారు. సోమవారం తెలంగాణ సాయుధ పోరాటంలో అమరులైన కామ్రేడ్ చింతపల్లి పాపారావు సంస్కరణ దినోత్సవం సందర్భంగా సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో అమరులైన అమరవీరుల స్థూపాలపై సీపీఐ జెండాలు ఎగురవేశారు. బుద్ధవారం గ్రామంలో కామ్రేడ్ చింతపల్లి పాపారావు స్తూపంపై సీపీఐ మాజీ కార్యదర్శి ముద్రబోయిన వెంకటేశ్వరరావు సీపీఐ జెండాను ఎగురవేశారు. దావజీగూడెం దళితవాడలో కామ్రేడ్ గొంది వెంకటేశ్వరరావు స్థూపంపై సీనియర్ కామ్రేడ్ శనగల సుబ్బారెడ్డి జెండాను ఎగరవేశారు. అలాపురం గ్రామంలో కొలుసు రాఘవులు స్థూపంపై కామ్రేడ్ కట్టవరపు విజయరావు ఎగురవేశారు. పామర్తి సుబ్బారావు స్తూపంపై కామ్రేడ్ బండారు లక్ష్మయ్య ఎగురవేశారు. దావజీగూడెం సీపీఐ కార్యాలయం దగ్గర కామ్రేడ్ కాట్రగడ్డ చిన్న వెంకట్రాయుడు స్థూపంపై కామ్రేడ్ కాట్రగడ్డ రామచంద్ర జోషి ఎగురవేశారు. దావాజిగూడెం హైస్కూల్‌వద్ద కోసరాజు వెంకటేశ్వరరావు స్థూపంపై కామ్రేడ్ వెంకటేశ్వరరావు రాజీవ్‌కాలనీలో కంభంపాటి వెంకటరత్నం స్థూపంపై కామ్రేడ్ చాగంటి పార్టీ వెంకటేశ్వర రావు ఎగురవేశారు. సుబ్బారావునగర్‌లో కామ్రేడ్ కంభంపాటి రాంబ్రహ్మం స్థూపంపై పెద్దు వాసుదేవరావు ఎగురవేశారు. గొల్లనపల్లి అమరవీరుల స్థూపంపై యాలమదల కోటయ్య బీబీ గూడెంలో కామ్రేడ్ సాంబయ్య వేగుర వేశారు. గన్నవరం సీపీఐ పార్టీ కార్యాలయంలో వద్ద సీనియర్ కామ్రేడ్ పెద్ద వెంకటరత్నం సీపీఐ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ కామ్రేడ్ పెద్దు వెంకటరత్నం మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను ఆశయ సాధన అందరం కృషి చేయాలని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ శ్రమజీవుల కోసం పనిచేస్తోందని అన్నారు. అమర వీరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంగళ శివయ్య, నూతక్కి మోహన్‌రావు, కట్టవరపు బెనర్జీ, వెంగళ రంగారావు, శంకర్రావు, చాంగంటిపాటి భవాని ప్రసాద్, అశోక్ కుమార్, తాటికృష్ణ. కొండా వీరాస్వామి, తిరివిది సుబ్బారావు, సీపీఎం నాయకులు కలం వెంకటేశ్వరరావు. కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, మిరప నాగేశ్వరావు, సాంబశివరావు, అవుటుపల్లి సాంబయ్య, సర్దార్. మిరఖాన్‌చ షేక్ మాహబూబ్, బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యల పరిష్కరించాలి : ఆర్డీవో

విశాలాంధ్ర-పెదపారుపూడి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో తహసిల్దార్ వై రంగారావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం ప్రజలు సమస్యలతో కూడిన అర్జీలను ఆర్డిఓ స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి సీతామహాలక్ష్మి, వంగా శ్రీనివాస్ (వంశీ), మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-పమిడిముక్కల: మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సోమవారం వీరంకి లాకులోని సంతాన సాయిబాబా మందిరం ఆవరణలో విజ యవాడ వారి మాక్సివిజన్ నేత్ర వైద్యులు డా. కె.నాగేశ్వర రావు పర్యవేక్షణలో 126 మందికి కంటి పరిక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందచేశారు. తొలుత జిల్లా అధ్యక్షుడు కె.రాజేంద్ర ప్రసాద్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల జిల్లా కార్యదర్శి ఆశీర్వాదం, సంఘం అధ్యక్ష కార్యదర్శులు బి.ఏబు, బొల్లా వెంకటేశ్వరరావు, వై.దుర్గారావు, పి.చంద్రపాల్ పాల్గొన్నారు.

జీఎస్టీలో సమస్యల పరిష్కారానికి కృషి : వక్కలగడ్డ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : జీఎస్టీలో ఉన్న సమస్యలను పరిష్కరించి వ్యాపారవర్గాలకు మేలు జరిగే విధంగా కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వక్కలగడ్డ భాస్కరరావు జీఎస్టీ చీఫ్ కమీషనర్ అహ్మద్ బాబు ఐ.ఏ.ఎస్ కు విజ్ఞప్తి చేశారు.జీఎస్టీ చీఫ్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన అహ్మద్ బాబు ఐ.ఏ.ఎస్.ను సోమవారం జీఎస్టీ ప్రాంత కార్యాలయంలో అభినందించారు.

డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం : ఎమ్మెల్యే యార్లగడ్డ

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో చిరకాలం గా ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యకు గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ శాశ్వత పరిష్కారం చూపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన మూడు నెలలోనే అధికారులను, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ స్థానిక ప్రజలకు ఇబ్బందులను తొలగించారు. గత 10 ఏళ్లుగా చెత్త డంపింగ్ సమస్యతో ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు .స్థానికులు చెత్త కారణంగా దుర్గంధం, దోమల తో తీవ్ర అనారోగ్యాలకు గురయ్యారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడం పట్ల గన్నవరం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెత్తను డంపింగ్ చేయడం కాకుండా జిందాల్ ఫ్యాక్టరీకి తరలించి విద్యుత్ ఉత్పాదనకు వినియోగించనున్నారు

సిద్ధమవుతున్న దత్తు స్మారక స్తూపం

విశాలాంధ్ర-కూచిపూడి : డిసెంబర్ 9వ తేదీన నిర్వహించే అలనాటి పోరాట యోధుడు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు కామ్రేడ్ దోనేపూడి దత్తు 36వ వర్ధంతి వేడుకలకు ఆయన పేరిట నిర్మించిన స్థూపాన్ని సీపీఐ నాయకులు ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా మొవ్వ మండలంలోని మంత్రిపాలెం (ఆయన స్వగ్రామం)లో అప్పట్లో దత్తుస్మారకార్థం స్థూపాన్ని సీపీఐ కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి అడ్డాల ప్రసాద్, పామర్రు నియోజకవర్గ కార్యదర్శి చెరుకు శ్రీనివాసరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శులు కోసూరు వెం కట అప్పారావు, చందోలు నాగేశ్వర రావులు మంత్రిపాలెంశాఖా కార్యదర్శి మద్దులరమేష్, సభ్యులు కుంపటి నాగరాజు, మాజీ సర్పంచ్. కొండేటి సత్యనారా యణ కుమారుడు బుజ్జి లతో కలసి స్థూపాన్నిపరిశీలించారు. దీనిని డిసెంబర్ 9వ తేదీ నాటికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడానికి తీసుకోవా ల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఆస్తూపం దెబ్బతిన్న ప్రాంతాల్ని మరమ్మతులు చేయించి రంగులతో పునర్జీవం పోసి డిసెంబర్ 9వ తారీఖున ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఏడాది డిసెంబర్ 26 నాటికి భారత కమ్యూనిస్టు పార్టీ శతజయంతి వేడుకలు నిర్వహించుకుంటున్న ఈ తరుణంలో అలుపెరగనిభూ పోరాట యోధుడు, మంత్రి పాలెం గ్రామాన్ని అప్పట్లోనే అభివృద్ధి బాటలో పయనింప చేసిన నూట ఒక్క సంవత్సరాలవయసుగల మాజీ సర్పంచ్ దోనేపూడి దత్తు వర్ధంతిని ఆయన స్వగ్రామంలో నిర్వహించి నివాళులర్పించనున్నట్లుజిల్లా సహాయ కార్యదర్శిఅడ్డాడ ప్రసాద్ పేర్కొన్నారు.

అర్జీలు సకాలంలో పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రజల నుంచి అందే ఫిర్యాదులు, అర్జీలు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ ఓబులేసు అధికారులకు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు అదనపు కమిషనర్ పీజీఆర్ఎస్ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌కు 29 ఫిర్యాదులు అందాయని, వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 9, రెవెన్యూ విభాగం 2, ప్రజారోగ్య విభాగం 5, అకౌంట్స్ విభాగం 1, ఉపా సెల్‌కి సంబందించి 1 ఫిర్యాదు అందాయని, వాటిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు సిహెచ్ శ్రీనివాస్, డి.శ్రీనివాసరావు, సీపీ రాంబాబు, ఎస్ఈ నాగ మల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవి బాబు, మేనేజర్ ప్రసాద్, టీపీ సెక్షన్ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ రచయిత మృతి బాధాకరం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రముఖ అంతర్జాతీయ ఉర్దూ రచయిత ఫెహ్మీ బదయుని మృతి చెందడం బాధాకరమని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ అన్నారు. ఫెహ్మీ బయయునిగా ప్రసిద్ధి చెందిన జమా షేర్‌ఖాన్ జనవరి 4, 1952న ఉత్తరప్రదేశ్‌లోని బదౌన్‌లో జన్మించారన్నారు. అతని భావోద్వేగ, సున్నితమైన, సానుభూతితో కూడిన కవిత్వం అతని విమర్శకుల, అభిమానుల అనేకమంది హృదయాలను గెలుచుకుందన్నారు. సాహిత్యం సారాన్ని కాపాడటానికి తమ జీవితాన్ని అంకితం చేసిన కళాకారులలో ఫెహ్మీ బదయుని ఒకరని బేగ్ అన్నారు.

ఘనంగా కాశ్మీరీ యువ సమ్మేళనం ప్రారంభం

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహా రాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో ఆదివారం నుంచి ఆరు రోజుల పాటు జరుగు 4వ కాశ్మీర్ యూత్ ఎక్సేంజ్ కార్యక్రమం డాక్టర్ వేణుగోపాలరెడ్డి సెమినార్ హాల్‌లో సోమవారం ఘనం గా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో కాశ్మీర్‌లోని ఆరు జిల్లాలైన పుల్వామా, బుడ్గామ్, శ్రీనగర్, కుప్వారా, బారాముల్లా, అనంతనాగ్ నుంచి మొత్తం 132 మంది యువతి, యువకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంచాలకులు అంశుమాన్ ప్రసాద్ దాస్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఎన్నిక చేసిన నెహ్రూ యువ కేంద్రాలలో గత మూడు సంవత్సరాలుగా కాశ్మీరీ యువ సమ్మేళనం కార్యక్రమం నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, కాశ్మీర్ యువకులలో జాతీయ ఐక్యత, సమగ్రతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్నదని తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరావు మాట్లాడుతూ మన దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, జాతీయ ఐక్యత, సమగ్రత, శాంతి ప్రతిపాదకులుగా వ్యవహరించేలా అవగాహన కల్పించడం, అలాగే దేశంలోని సాంస్కృతిక, పారిశ్రామిక, చారిత్రక, పర్యాటక విద్యాపరమైన ప్రముఖ ప్రదేశాలను సందర్శించేందుకు అవకాశం యువ సమ్మేళనం వలన కలుగుతుందని అన్నారు. గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలపై కార్యశాలలు, అలాగే రెండు రోజుల క్షేత్ర స్థాయి సందర్శనలతో కార్యక్రమం జరగనుందని వివరించారు. ఏఎన్‌యూ ప్రొఫెసర్ కె.రత్న షీలా మణి, ప్రొఫెసర్ జి.సింహచలం, ప్రొఫెసర్ దివ్యతేజో మూర్తి, ప్రొఫెసర్ ఆర్‌వీఎస్ఎస్ఎన్ రవికుమార్, టీవీ విజయలక్ష్మి, జి.మహేశ్వరరావు ప్రసంగించారు. కామన్‌మాన్ సురేష్ గుప్త ప్లాస్టిక్ వినియోగంపై నియంత్రణ గురించి వివరించారు. సీబీసీ, డీఆర్‌డీఏ, మెప్మా డిపార్ట్‌మెంట్స్ తరుపున స్టాల్స్ ఏర్పాటు చేశారు. కాశ్మీరీ యువత సాంస్కృతిక ప్రదర్శనతో సందడి చేశారు.

'సుమేధ'లో బాలోత్సవ్ వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక ఎన్జీజీవోస్ కాలనీలోని సుమేధ హైస్కూల్‌లో బాలోత్సవ్-7 వేడుకలు సోమ వారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన గుంటూరు నగర పాలక సంస్థ ఎంహెచ్‌వో రామారావు మాట్లాడుతూ పర్యావరణం, పరిసరాలను శుభ్రంగా ఉంచడం, చిన్నారులు మొక్కలను నాటడం గురించి వివరిచారు. మాజీ ఎన్‌సీసీ జిల్లా కో ఆర్డినేటర్ డి.తిరుపతి రెడ్డి, చిల్డ్రన్ సైకాలజిస్ట్, ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ మురుగుడి శ్రీ హరి మాట్లాడుతూ పిల్లలకు మానసిక ఎదుగుదలతో పాటు శారీరకంగా ఎదిగేందుకు క్రీడలు పోటీలు ఉపయోగపడతాయని అన్నారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాలబాలికలకు గేమ్స్, స్పోర్ట్స్, లిటరరీ కల్చరర్ మొదలగు 32 ఈవెంట్స్‌లో పోటీలను నిర్వహిం చి గెలుపొందిన వారికి 3000కు పైగా బహుమతులను ప్రథమ, ద్వితీయ, తృతీయ విభాగంలో అందజేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో సృజనాత్మకంగా దాగి ఉన్న మరె న్నో అంశాలను బాలోత్సవం ద్వారా వెలికి తీసే అవకా శముందని వివరించారు. తర్వాత చిన్నారుల ఆశలు, ఆకాంక్షలకు చిహ్నంగా రంగు, రంగుల బెలూన్లు ఆకాశంలో వదిలి బాలోత్సవ్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పానకం ధర తగ్గింపుపై లోకేష్‌కు ధన్యవాదాలు

విశాలాంధ్ర-మంగళగిరి : శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం ఎగువ సన్నిధిలోని శ్రీ పానకాలస్వామి ఆలయంలో స్వామివారికి అత్యంత ప్రీతికరమైన పానకం ధరను రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఆదేశానుసారం దేవస్థానం అధికారులు తగ్గించి సోమవారం నుంచి భక్తులకు విక్రయించడం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్త వెనిగళ్ళ ఉమాకాంతం హర్షం వ్యక్తం చేశారు. ఉమాకాంతం మాట్లాడుతూ బెల్లం పానకం బిందె రూ.60లు, పటిక బెల్లం పానకం రూ.65లు ఉండే ధరలను మంత్రి నారా లోకేష్ చొరవతో తగ్గించి బెల్లం పానకం రూ.30లు గాను, పటిక బెల్లం పానకం రూ.35లుగా భక్తులకు విక్రయించడం హర్షనీయమన్నారు. గతంలో పానకం కాంట్రాక్టర్లు బిందె రూ.60లుగా విక్రయించాల్సిన పానకం బిందె రూ.100లకు విక్రయించి భక్తులను దోచుకునేవారన్నారు. కాంట్రాక్టర్లు తయారు చేసే పానకంలో నాణ్యత ఉండేది కాదన్నారు. మంత్రి నారా లోకేష్ దేవస్థానంపై ప్రత్యేక దృష్టి సారించి ఆధ్యాత్మిక సంస్థ అయిన ఇస్కాన్‌కు పానకం విక్రయాల బాధ్యతను అప్పగించి, పానకం ధర తగ్గించి భక్తులకు అందించడం మంచి పరిణామంగా భావిస్తున్నామన్నారు. భక్తులు పానకం దోపిడీకి గురికాకుండా చర్యలు తీసుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఉమేష్‌చంద్రకు నివాళి

విశాలాంధ్ర-తెనాలి : పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం చెంచుపేటలోని ఐపిఎస్ ఉమేష్‌చంద్ర విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. తొలుత పట్టణంలో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్స్ ర్యాలీలో పాల్గొని పోలీస్ అమరవీరులకు జోహార్లు అర్పించారు. డీఎస్పీ బి.జనార్ధనరావు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో నక్సల్స్ అణిచివేతలో ఉమేష్‌చంద్ర సాహసోపేతమైన చర్యలు పోలీస్ విధులు నిర్వహించే వారికి స్ఫూర్తిదాయకమన్నారు. విధి నిర్వహణలో శాంతిభద్రతలు సక్రమంగా పరిరక్షించడమే అమరవీరులకు అందించే ఘననివాళి అన్నారు. కార్యక్రమంలో పట్టణ సీఐలు, మల్లిఖార్జునరావు, నిసార్బాష, రమేష్‌బాబు, రూరల్ సీఐ శ్రీనివాసరావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'బాస్మన్' హైపవర్ రేడియో ఫ్రీక్వెన్సీ మిషన్' ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక లక్ష్మీపురంలో ఉన్న మనోహరం క్లినిక్ వార్షికోత్సవం సందర్భంగా డెర్మటాలజిస్ట్ అండ్ కాస్మటాలజిస్ట్ డాక్టర్ సీహెచ్.నీలిమాదేవి జర్మనీ నుంచి తెబడిన 'బాస్మన్' హై పవర్ రేడియో ఫ్రీక్వెన్సీ మిషన్‌ను గుంటూరు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి సోమవారం ఉదయం ఘనంగా ప్రారంభించారు. అనంతరం డిఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ డాక్టర్ నీలిమాదేవి జర్మనీకి చెందిన బాస్మన్ హైపవర్ రేడియో ఫ్రీక్వెన్సీ మిషన్‌ను గుంటూరు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ మిషన్ నీడిల్, ఇంజక్షన్ లేని అధునాతన టెక్నాలజీతో పని చేస్తుందన్నారు. ప్రజలు డాక్టర్లను దేవుళ్లుగా భావిస్తుంటారని, ఈ నేపథ్యంలో వివిధ అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న పేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు చేయాలని కోరారు. పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అందిస్తున్న సేవలతో పాటు డాక్టర్లు కూడా మంచి నాణ్యమైన వైద్య సేవలను అందించి వారికి బాసటగా నిలవాలని కోరారు. గుంటూరు పట్టణంలోని వివిధ విభాగాల డాక్టర్లు విచ్చేసి డాక్టర్ సీహెచ్.నీలిమాదేవికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మనోహరం క్లినిక్ సిబ్బంది ఉన్నారు.

భవాని మహిళా ట్రస్ట్ పేరుతో ప్రభుత్వ భూమి ఆక్రమణ

విశాలాంధ్ర-పెదకాకాని: భవాని మహిళా ట్రస్ట్ పేరుతో ప్రభుత్వ భూమి ఆక్రమణ చేశారంటూ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార సంస్థలో అర్జీ అందజేశారు. మండల కేంద్రమైన పథకాకాని సర్వేనెంబర్ 557లో 0.25 సెంట్ల ప్రభుత్వ భూమిలో రేకుల షెడ్డు వేసి ఆక్రమించారని, విచారణ చేసి ఆ స్థలాన్ని పంచాయతీకి చెందే విధంగా చేయాలని పెదకాకానికి చెందిన పెండ్యాల నాగ సురేష్ అర్జీ అందజేశారు.

దోమల నియంత్రణలో అవగాహన అవసరం

విశాలాంధ్ర-తెనాలి : దోమలను నియంత్రించడంలో ప్రజలకు అవగాహన అవసరమని ఆ దిశగా పట్టణంలోని పలుప్రాంతాలలో ప్రజల వద్దకేవెళ్ళి దోమలను నియం త్రించడంలో తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందని జిల్లా మలేరియా అధికారి తలాటం మురళీకృష్ణ సుబ్బ రాయణం పేర్కొన్నారు. పట్టణం నాజర్‌పేటలోని పుట్టావారి వీధి, చెంచుపేట కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్ ఏరియాలలో మలేరియా సిబ్బందితో కలిసి జిల్లా మలేరియా అధికారి ఇంటింటికి సర్వే నిర్వహించి దోమలు వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై అవగాహన కల్పించారు. నివాస ప్రాంతాలలో అనవసర నీటి నిల్వలను తొలగిస్తూ నీటి నిల్వల వల్ల కలిగే అనర్థాలను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. మలేరియా వైద్య సహాయము అవసరమైన వారు సమీపం లోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గాని, తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో గాని ఉచిత పరీక్షలతో పాటు మందులను కూడా పొందవచ్చని తెలిపారు. 2027 నాటికి మలేరియా జీరో కేసులు కావాలని 2030 నాటికి మలేరియా రహిత దేశంగా చేయాలనే ఉద్దేశంతో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సహాయ మలేరియా అధికారి చిర సాని ప్రభాకర్‌రెడ్డి, ఆరోగ్య విస్తరణాధికారి అందె బాల చంద్రమౌళి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, గ్రామీణ సబ్‌యూనిట్ అధికారి వంగల పున్నారెడ్డి, రవికుమార్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600 015, తమిళనాడు, ఇండియా.

రీజినల్ ఆఫీస్: 2వ అంతస్తు, టీ19 టవర్స్, కర్బాలా మైదాన్, రాణిగంజ్, సికింద్రాబాద్, హైదరాబాద్-తెలంగాణ-500003.

అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా.. **హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ నం.54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తాన్ని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత/లు/హామీదారు/లు బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 లోని ఉప సెక్షన్ (4) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **భౌతికంగా స్వాధీనం** చేసుకున్నట్లు రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

వ. సం.	రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు	డిమాండ్ నోటీసు తేదీ & బాకీ మొత్తం	ఈ తేదీ నాటికి మొత్తం బకాయి	భౌతిక స్వాధీనత తేదీ
1	1. శ్రీ చిన్న ప్రకాశరావు తురకా, తండ్రి తురకా భూషణం (రుణగ్రహీత) 2. శ్రీమతి ప్రసన్న తురకా, భర్త చిన్న ప్రకాశరావు తురకా (సహ-రుణగ్రహీత). ఆర్/ఓ. డి.నం. 6-36, గోరంట్ల, గుంటూరు, అపోస్థల్ చర్చి ఎదుట, అర్బన్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, ఇండియా-522034. **రుణఖాతా సంఖ్య: AP/VWD/BENZ/A000000373** మరియు **AP/VWD/VJDA/A000000269**	07/07/2022 & రూ.27,03,304/- (ఇరవై ఏడు లక్షల మూడు వేల మూడువందల నాలుగు రూపాయలు మాత్రమే)	14/10/2024 & రూ.21,28,393/- (ఇరవై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల మూడువందల తొంభై మూడు రూపాయలు మాత్రమే)	18.10.2024

ఆస్తి వివరాలు : గుంటూరు జిల్లా కొరిటిపాడు సబ్ రిజిస్ట్రార్, గోరంట్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీ యొక్క సబ్ డివిజన్ నం. 469/3బి, డివిజన్ నం.469/3లో అసెస్‌మెంట్ నం.887, డోర్‌నం. 6-36 ఆధారంగా ఉన్న 60.6 చదరపు గజాలు లేదా 50.59 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఒక ఆర్‌సిసి పైకప్పు భవనం యొక్క ఆస్తి. హద్దులు: తూర్పు: బి.వెంకయ్య ఆస్తి, దక్షిణం: పంచాయతీ బజార్, పడమర: చెన్నయ్య ఆస్తి, ఉత్తరం: టి.వీరయ్య షెడ్యూల్ ఆస్తి.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు పైన పేర్కొన్న బకాయి మొత్తం మరియు దానిపై వడ్డీకి గాను హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ " చార్జికి లోబడి వుంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ప్రదేశము :విజయాడ, తేదీ : 22-అక్టోబరు, 2024

సం/-అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

సామూహిక ఉపనయనాలు

విశాలాంధ్ర-సత్తెనపల్లి : శ్రీ సనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో సోమవారం సామూహిక ఉచిత ఉప నయన కార్యక్రమం నిర్వ హించారు. ఆశ్రమ వేద పాఠశాల గురువులు వానపాముల రత్నాచార్యులు వటులకు ఉపనయనం, హోమం తదితర పూజా కార్యక్రమాలను తల్లిదండ్రులచేత నిర్వహించారు. ఆశ్రమ మఠాధిపతులు లలితాంబ మాతాజీ మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆశ్రమం తరుపున విద్యార్థులకు ఉచితంగా ఉపనయనం నిర్వహిస్తున్నామ న్నారు. ఈ సందర్భంగా వటులను ఆశీర్వదించారు. అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆశ్రమం బాధ్యులు చింతాడ సురేష్, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-దాచేపల్లి: స్థానిక కొట్ల బజారు లోని విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల దుకాణాలను సోమ వారం వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. పిడుగురాళ్ల ఏడీఏ శ్రీ కృష్ణ దేవరాయలు, దాచేపల్లి ఏఓ పాపకుమారి తదితరులు పలు దుకాణాలు, గిడ్డంగులకు వెళ్లి సరకు నిల్వలను పరిశీలించారు. వాటి రికార్డులు, బిల్లు పుస్తకాలు, ధరలు పట్టిక, వివిధ కంపెనీల అనుమతి (పీసీ) పత్రాలను పరిశీలించారు. అనంతరం డీలర్లు, వ్యాపారులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

వీఆర్‌కు దాచేపల్లి సీఐ

విశాలాంధ్ర-దాచేపల్లి: స్థానిక సీఐ గుత్తి వెంకట్రావు తాజాగా వీఆర్‌కు బదిలీ అయినట్లు తెలిసింది. ఆయన 3 నెలల కితమే మంగళగిరి నుంచి దాచేపల్లి పోలీసు స్టేషన్‌కు వచ్చారు. కొద్ది రోజుల్లోనే ఆయన వీఆర్‌కు వెళ్ళడంపట్ల చర్చకు దారి తీసింది. దాచేపల్లి, మాచ వరం మండలాల్లో ప్రతిపక్ష నాయకులపై ఉన్న కేసులు, ఫిర్యాదుల విషయంలో తగిన చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహిస్తున్నారనే భావనలో కూటమి శ్రేణులు ఉన్నట్లు సమాచారం. దాని ఫలితంగానే ఆయన్ను ప్రభు త్వ పెద్దలు వీఆర్‌కు పంపినట్లు పల్నాడు ప్రాంతంలోని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని శంకరన్ హాలు నందు 'అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థులకు 'ఆడ పిల్లలను రక్షించండి' అనే అంశంపై వ్యాస రచన, వక్తృత్వం, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతి విభాగంలో విజేతలైన ముగ్గురికి మొదటి బహుమతి కింద రూ.5వేలు, రెండవ బహుమతిగా రూ.3వేలు, మూడవ బహుమతిగా రూ.2వేలు చొప్పున చెక్కులు, ప్రశంసా పత్రాలను జాయింట్ కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి, జిల్లా విద్యాశాఖాధికారి శైలజ, డెమో కె. జయ ప్రసాద్, స్కూల్ టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధే వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ లక్ష్యం

విశాలాంధ్ర-మాచర్ల: ఆర్యవైశ్యుల అభి వృద్ధికి వాసవి క్లబ్ ఇంటర్నేష నల్ కృషి చేస్తుందని వి.సి.ఇ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రసన్నరావు అన్నారు. స్థానిక వైభవ రెసిడెన్సీలో జరిగిన మేడం రికాన్ వైభవం సమా వేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పేద, మధ్యతరగతి వారి అభివృద్ధి కోసం, వారికి తమ వంతు సహాయ సహకారాలందించేందుకు కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్తా హైదరాబాద్‌లో 1961లో వాసవి క్లబ్ సేవా సంస్థను స్థాపించారన్నారు. వాసవి క్లబ్ 11 మందితో ప్రారంభించి నేడు వేలాది క్లబ్లతో లక్షలాది మంది సభ్యులతో 100 కోట్లకు పైగా నగ దుతో తమ సేవలను అందిస్తుంద న్నారు. అనంతరం వాసవి క్లబ్ డిస్టిక్ 204ఎ గవర్నర్ కె శివ సుబ్రహ్మణ్యం, క్యాబిన్ సెక్రెటరీ నాగమల్లేశ్వరరావు, వైస్ గవర్నర్ సూరే వెంకట కోటి లింగం, వెంకటప్పారావు, డిస్టిక్ క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ అనిత వెంకటప్రసాద్, డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ వెలుగూరి వెంకటేశ్వర్లు, మునగాల చిరంజీవి, బవిరిశెట్టి రామారావు మాట్లాడుతూ కేవలం ఒకే సామాజిక వర్గానికి ఆర్యవైశ్యులందరూ ఏకమై కుల, మత రహితంగా పేద వర్గాలం దరికీ సేవలందిస్తున్న గొప్ప సంస్థ వాసవి క్లబ్ అన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు కొత్తమాసు శ్రీరామమూర్తి, చైర్మన్-5 మేడం నాగేశ్వరరావు, క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, కపలవాయి ప్రసాదరావు సెక్రెటరీ వందిరి నరసింహారావు, చుండూరు సత్యనారాయణ, బచ్చు రాజ్ కుమార్, తిరివీధివెంకట నాగేశ్వరావు, మేడా వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు సంసిద్ విద్యార్థి

విశాలాంధ్ర-శావల్యాపురం: జిల్లాస్థాయి ఇన్లైన్ రింగ్స్ పోటీల్లో శావల్యాపురం మండలం కనమర్లపూడి సమీపం లోని సంసిద్ పాఠశాలకు చెందిన యూకేజీ విద్యార్థి భవనాసి వంశీ దేవాన్ష్ అత్యున్నతమైన ప్రతిభను కనబరచి రెండు బంగారు పతకాలను సాధించడంతో పాటు రాష్ట్రస్థాయి పోటీ లకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం ఒంటేరు నాగసురేష్ సోమవారం తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా అద్దంకిలోని మార్కెట్ యార్డ్ గ్రౌండ్లో ఈనెల 20వ తేదీన జరిగిన జిల్లాస్థాయి ఇన్లైన్ రింగ్స్ పోటీల్లో అండర్-7 విభాగంలో పాల్గొన్న వంశీ దేవాన్ బాగా రాణించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. నవంబర్ 6న కాకి నాడలో జరగనున్న రాష్ట్రస్థాయి చాంపియన్ షిప్, 62వ నేషనల్ సెలెక్షన్స్‌లో వంశీ వేదాన్ ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టు తరపున పాల్గొనను న్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా వంశీ దేవాన్ష్ రాణించి పాఠశాలకు, స్పోర్ట్ అకాడమీకి మంచి పేరు ప్రఖ్యా తులు సాధించి పెట్టాలని, భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎద గాలని కోరారు. ఈ ఘనత సాధించిన వంశీ దేవాన్ష్‌ని చాణక్య స్పోర్ట్స్ అకాడమి చైర్మన్ నాగార్జున, కోచ్ శర్మ, మేనే జర్ భవనాసి ప్రసన్నకుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

రైతులకు ఎరువులు పంపిణీ చేయాలి: సీపీఐ

విశాలాంధ్ర-రొంపిచర్ల : రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఎరువులు సక్ర మంగా పంపిణీ చేయాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో సోమ వారం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజే శారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ ఏరియా కార్య దర్శి చక్రవరం సత్య నారాయణరాజు మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో రైతులకు యూరియా తప్ప ఇతర ఎరు వులు, పురుగు మందులు పంపిణీ చేయడం లేదన్నారు. దీని వలన రైతులు బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు ఎరువులు కొనుగోలు చేయాల్సి వస్తుందని, బహిరంగ మార్కెట్లో నకిలీ ఎరువులు, పురుగు మందుల విక్రయిం చటం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు స్పందించి రైతు భరోసా కేంద్రా ల ద్వారా రైతులకు సకాలంలో ఎరువులు, పురుగు మందు లు పంపిణీ చేయాలని అన్నారు. లేని పక్షంలో ఉద్యమిస్తా మని అన్నారు. అనంతరం తహశీల్దార్ బి.నిర్మల కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి రొడ్డా అంజిరెడ్డి, మండల నాయకులు పిడెం హుస్సేన్, మధు, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పీడీఎఫ్ అభ్యర్థిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర - వినుకొండ : రానున్న శాసనమండలి ఎన్నికలలో పట్టభద్రుల స్థానానికి పి.డి.ఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి. ప్రేమ్ కుమార్ అన్నారు. వినుకొండ యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఆదివారం రాత్రి జిల్లా కార్యదర్శి ఎం.రవిబాబు అధ్యక్షతన ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చరిత్రలో పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీల స్థానం ప్రత్యేకమైనదని, నిజాయితీగా ఉంటూ పట్టభద్రులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగుల సమస్యలు శాసనమండలిలో ప్రస్తావిస్తూ ప్రభుత్వాలకు విలువైన సూచనలు చేస్తూ శాసనమండలి గౌరవాన్ని మరింత పెంచారన్నారు. వివిధ రంగాల ప్రజల పోరాటాలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ ప్రజల గొంతుగా నిలిచారన్నారు. నవంబర్ ఆరవ తేదీ లోపు ఓట్లు నమోదు ప్రక్రియ ముగుస్తుందని ప్రతి గ్రాడ్యుయేట్ను ఓటరుగా చేర్పించడంలో ప్రతి యు.టి.ఎఫ్ కార్యకర్త పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ రాష్ట్ర యూనియన్ నాయకులు మాచర్ల బుజ్జి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



విశాలాంధ్ర-దుర్గి : ప్రభుత్వం రైతు లకు అందించే పథకాలను సద్విని యోగం చేసుకోవాలని ఎంపీపీ యేచూ రి సునీత సాయి శంకర్ కోరారు. వ్యవ సాయ శాఖ ఆధ్వర్యంలో రబీ సీజన్ పురస్కరించుకుని మండల పరిధిలోని ఓబులేశునిపల్లె గ్రామంలో సోమవారం రాయితీపై శనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఈ సందర్భంగా ఎంపీపీ శనగ విత్తనాల సంచులను రైతులకు పంపిణీ చేశారు. అనంతరం మండల వ్యవసా యాధికారి వై. అమీర్ రెడ్డి మాట్లా డుతూ కెవికె-2 రకం రూ.12,100 సబ్సిడీ 3025 పోసు రూ.9075 రైతు చెల్లించాలన్నారు. జెజిఆర్-11 రకం రూ. 9400 సబ్సిడీ 2350 పోను రూ.7050 చెల్లించాలని, రాష్ట్ర ప్రభుత్వం 25శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు సరఫరా చేస్తుందన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఆర్.కళ్యాణ్ నాయక్, గ్రామ పెద్దలు ఉన్నం మహేష్, అలవాల శ్రీనివాసరావు, మునుగోటి పార్వతయ్య, ప్రత్తిపాటి శివరామకృష్ణ, ఉన్నం రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

27న ఎస్టీయూ పల్నాడు జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-దాచేపల్లి: ఎస్టీయూ పల్నాడు జిల్లా ద్వితీయ కార్యవర్గ సమావేశం ఈ నెల 27న నరసరావుపేట లోని మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరుగుతుందని జిల్లా శాఖ అధ్యక్షుడు లింగిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రజిత్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లు రఘునాథ్ రెడ్డి, ఐఎస్ టీఎఫ్ జాతీయ ఆర్థిక కార్యదర్శి పీహెచ్ జోసఫ్ సుధీర్ బాబు, సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కోటేశ్వరరావు, పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ తదితరులు పాల్గొంటారు. ఆ రోజు నివేదికలపై చర్చ, వాటి ఆమోదం, సంఘ నిర్మాణం, మరింత బలోపేతం, వివిధ తీర్మానాలతో పాటు పలు అంశాలను అజెండాలో పొందు పర్చారు. కావున సంఘ నాయకులు, సభ్యులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరూ హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'అయ్యప్ప స్వాములకు సద్ది' ప్రారంభం

విశాలాంధ్ర-దాచేపల్లి : స్థానిక శ్రీవీర్ల అంకమ్మ తల్లి ఆలయంలో దాతల సహకారంతో అయ్యప్పస్వామి మాలధారులకు సోమవారం నుంచి నిత్యం సద్ది ఏర్పాటు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగర పంచాయతీ పరిధిలో అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములు 41 రోజుల పాటు మధ్యాహ్నం పూట అమ్మవారి ఆలయానికి వచ్చి సద్ది చేయాలని కమిటీ నిర్వాహకులు అంబటి నవకుమార్, యలమల నరేష్ కోరారు. తొలి రోజు అయ్యప్ప భక్తులు, కూటమి శ్రేణులు పలువురు పాల్గొన్నారు.

రైతుల సమ్మతితోనే రీ సర్వే ప్రక్రియ

విశాలాంధ్ర-రెంట చింతల : గత వైసీపీ ప్రభుత్వంలో రీ సర్వే చేసిన గ్రామాల్లోనే భూముల రీ సర్వే గ్రామ సభలు నిర్వహించేలా రెవెన్యూ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు 18వ తేదీ నుంచి నిర్వహించే ఆయా గ్రామ సభల్లో రీ సర్వేలో నష్టపోయిన బాధిత రైతుల ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫిర్యాదుపై పూర్తి స్థాయిలో విచారణ చేసి వాస్తవాలతో కూడిన సమాధానం రైతులకు ఇస్తారు. రైతు సంతృప్తి అంశాన్ని సైతం పరిగణనలోకి తీసుకుంటారు. ఈ నేపథ్యంలో మండలంలోని దామరపాడు గ్రామంలో నిర్వహించిన గ్రామ సభలో భూ యజమానులకు రీ సర్వేపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలని రైతులను ఆర్ఐ పల్లా రామకృష్ణ కోరారు. ఫిర్యాదులపై తక్షణమే పరిష్కరించేలా చర్యలు తెసుకుంటామని, గ్రామ సభలో 5 అర్జీలు రాగా వాటిని పరిగణనలోకి తీసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వో నరసింహరావు, సర్వేయర్లు అర్జున్, రవీంద్ర రెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేటి నుంచి గ్రామ సభలు

విశాలాంధ్ర-పెదనందిపాడు : మంగళవారం నుంచి మండల పరిధిలో రీసర్వే జరిగిన గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.శరత్ బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ రాజు పాలెం, 23వ తేదీ అన్నవరం, 24వ తేదీ రావిపాడు, 25వ తేదీ ఉప్పలపాడు, 26వ తేదీ కొప్పర్రు, 29వ తేదీ జి.జి పాలెం, 30వ తేదీ పుసులూరు, నవంబర్ 1వ తేదీ పెదనందిపాడు, 2వ తేదీ కట్రపాడు, 5వ తేదీ అన్న పర్రు, 6వ తేదీ పాలపర్రు, 7వ తేదీ వరగాని గ్రామా ల్లోని ఆయా పంచాయతీ కార్యాలయాల నందు ఉద యం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ప్రజలు గ్రామ సభల్లో పాల్గొని సమస్యలు పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్థాపన

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్ కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రత్తిపాడులో 12 లక్షల విలువైన సీసీ రోడ్లకు శంఖు స్థాపన చేశారు. కోయవారిపాలెం నుంచి నాలుగు కిలో మీటర్ల భారీ ర్యాలీతో కార్యకర్తలు, నాయకులు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఘన స్వాగతం పలికిన కార్యకర్తలకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానానికి ఎప్పుడు మేము దాసోహం అని, గుంటూరు పార్లమెంటు అభివృద్ధి కోసం కష్టపడి చాలా నిధులు రాబట్టామన్నారు. రూ.15 కోట్ల నిధులతో ఒక మహానగరం రాబోతుందని, రూ.25 వేల కోట్లతో రైల్వే లైను అభివృద్ధి చేసే ఆధునీకరిస్తున్నామన్నారు. ఐదేళ్లుగా ఆగిపోయిన 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రిని ప్రత్తిపాడులో నిర్మిస్తున్నామన్నారు. కొద్ది రోజుల్లో రోడ్ల అభివృద్ధి కూడా జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, ఉగ్గిరాల సీతారామయ్య, జనసేన మండల ఇన్‌ఛార్జ్ ఎం.సాంబశివరావు, నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ కొర్రపాటి నాగేశ్వరరావు, మండల టీడీపీ నాయకులు గింజపల్లి శివరాం ప్రసాద్, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాణసంచా స్టాళ్లకు అనుమతి తప్పనిసరి: తహశీల్దార్

విశాలాంధ్ర-తెనాలి : దీపావళి పండుగకు క్రాకర్స్ స్టాల్స్ నిర్వహించాలనుకునేవారు విధిగా లైసెన్సులు తీసుకోవాలని, నిబంధనలకు లోబడి నిర్దేశించిన ప్రదేశంలోనే స్టాల్స్ నిర్వహించాలని మండల తహశీల్దార్ కె.వేణుగోపాలరావు పేర్కొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో సంజన సింహ సూచనల మేరకు సోమవారం వివిధ మండలాల, వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కె.వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు. ఆయా మండలాల అధికారులు క్రాకర్స్ స్టాల్స్, లైసెన్సుల మంజూరు నిర్వహణ అంశాలపై వారి అభిప్రాయాలు వెల్లడించారు. అనంతరం తాహశీల్దార్ వేణుగోపాలరావు మాట్లాడుతూ క్రాకర్ స్టాల్స్ ఏర్పాటు చేయాలనుకునే వారు ఈ నెల 26లోగా దరఖాస్తులు ఇవ్వాలని, సకాలంలో లైసెన్సులు పొందాలని సూచించారు. పట్టణంలో క్రాకర్స్ స్టాల్స్ ఏర్పాటు విషయంలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాల్సిన అంశాలను వివరించారు. నిర్దేశించిన ప్రదేశంలోనే క్రాకర్స్ విక్రయాలు జరుగుతాయని అన్నారు. ఈ సమావేశంలో సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో జి.కిరణ్మయి, పొన్నూరు మున్సిపల్ కమిషనర్ ఎం. రమేష్‌బాబు, సిఐ మల్లిఖార్జునరావు, అగ్నిమాపకశాఖ, విద్యుత్‌శాఖ, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

పేదల కోసం పోరాడిన కొర్రపాటి

విశాలాంధ్ర-పెదకాకాని : దళితరత్న కొర్రపాటి చెన్నకేశవులు 8వ వర్ధంతి సందర్భంగా పెదకాకాని లూథర్‌గిరి కాలనీలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి టీడీపీ నేతలు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ పొన్నూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి ఆత్మకూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదల కోసం చెన్నకేశవులు పోరాటాలు మరువలేనివని, జిల్లాలో ఆయన లేని లోటు ఎప్పటికీ తీరనిదని తెలిపారు. మండల సీనియర్ నాయకులు లింగంగుంట సాల్మన్ రాజు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే కాక అగ్రవర్ణాలలోని పేదల కోసం కూడా చెన్నకేశవులు కృషి చేశారని అన్నారు.
కార్యక్రమంలో బెజ్జం గోపాలకృష్ణ, లింగంగుంట రామకృష్ణ, కొర్రపాటి సురేష్, కోలాటపు మాణిక్యరావు, బంగారు రాధ, లింగంగుంట అశోక్, దొడ్డా అజయ్, అనుమర్లపూడి రాజు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో నాలెడ్జ్, స్కిల్స్‌ను పెంపొందించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విద్యార్థుల్లో నాలెడ్జ్‌తో పాటు స్కిల్స్‌ను పెంపొందించాలని చండీఘర్‌లోని ఎన్ఐటీటీటీఆర్(నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ టీచర్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్) ఇన్ఫర్మేషన్ మేనేజ్‌మెంట్ అండ్ ఎమర్జింగ్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ మైత్రేయీ దత్త అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని అకాడమీ ఫర్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, డీన్-ఏఏఏ, డీన్-పీపీఈఎఫ్, డీన్-ఐక్యూఏసీ డిపార్ట్‌మెంట్‌ల సంయుక్త ఆధ్వర్యంలో 'అవుట్‌కమ్ బేస్డ్ ఎడ్యుకేషన్(ఓబీఈ) అండ్ అక్రిడిటేషన్' అనే అంశంపై 5 రోజుల పాటు నిర్వహించనున్న ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను సోమవారం వైస్ చాన్స్‌లర్ ఘనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ మైత్రేయీ దత్త మాట్లాడుతూ ఓబీఈ విధానం ద్వారా విద్యార్థులు సాధించదగ్గ నైపుణ్యాలు, గమ్యాలు ప్రధానంగా పరిగణిస్తారని పేర్కొన్నారు. విద్యార్థుల సాంకేతిక, సామాజిక నైపుణ్యాలను అభివృద్ధి చేయడం, వాటిని ఉపయోగించి వారి భవిష్యత్తులో ఎలా నిలదొక్కుకుంటా రనే అంశాలను బట్టి వారి విద్యా ప్రయాణం ఉంటుందనేదే ఈ విధానంలోని ప్రత్యేకతని తెలియజేసారు. ఈ విధానంలో విద్యార్థులు చదువుతున్న సబ్జెక్టు ఫలితాలు ముందే నిర్దేశిస్తాయ న్నారు. వాటి ఆధారంగా విద్యా కార్యక్రమాలు, బోధన పద్ధతులు రూపకల్పన చేస్తామన్నారు. విద్యార్థులు సబ్జెక్టులను మాత్రమే నేర్చుకోకుండా వారి నైపుణ్యాలు, సామర్థ్యా లను పెంపొందించడానికి ఓబీఈ తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల ఆలోచనా పద్ధతులు, పరిష్కార నైపుణ్యా లను పొందేందుకు ఇది సహాయపడు తుందని తెలియజేసారు. అనంతరం అధ్యాపకుల సందేహాలను ముఖ్య అతిథి నివృత్తిపరిచారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వెనిగండ్లలో రిజిస్ట్రేషన్లను కొనసాగించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలో 2004 నుంచి నిలిపివేసిన రిజిస్ట్రేషన్లను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు కలెక్టర్ గ్రీవెన్స్‌లో సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సర్వే నెంబర్ 289-2బీలో 0.86 సెంట్లు, 289లో 1.77 సెంట్లు, 289లో 2.65 సెంట్లు, 286లో 2.75 సెంట్లు, 286లో 2.08 సెంట్లు, 289లో 1.60 సెంట్లు, 290లో 1.70 సెంట్లు, 289లో 1.23 సెంట్లు, 287లో 5.67 సెంట్లు, 58లో 4.75 సెంట్లు మొత్తం 25.06 సెంట్లు భూమిలో సుమారు వంద సంవత్సరాల నుంచి పేదలు ఇళ్ళు నిర్మించుకుని, ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లిస్తున్నామని తెలిపారు. పంచాయతీ వారు సీసీ రోడ్డు నిర్మాణం కూడా చేశారని వెల్లడించారు. అయితే ఆయా సర్వే నెంబర్లకు సంబంధించి 2004 నుంచి రిజిస్ట్రేషన్లు నిలిపివేయడం జరిగిందన్నారు. దీని వలన చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. ఈ విషయాన్ని దేవాదాయ శాఖ అధికారులు, తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్ళినట్లు చెప్పారు. సమస్యను పరిశీలించి తమ భూములకు రిజిస్ట్రేషన్లు కొనసాగించాలని కోరారు.

రూ.37 లక్షల నగదు చోరీ చేసిన పని మనిషి

విశాలాంధ్ర-మంగళగిరి : డాక్టర్ ఇంట్లో పనిమనిషిగా చేరి, పని చూపించిన యజమాని ఇంటికే కన్నం వేసిన ఘటన మంగళగిరిలో వెలుగు చూసింది. మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరు బైపాస్ పక్కన గల మిడ్ వ్యాలీ సిటీలో ఓ డాక్టర్ ఇంట్లో చెంగపు వెంకటరమణ అనే మహిళ పనిమనిషిగా చేరి సుమారు రూ.37 లక్షల నగదు, ఒక డైమండ్ నల్లపూసల గొలుసును చోరీ చేసింది. కాగా ఈ ఏడాది జులై నెల నుంచి దశల వారీగా కొద్ది మొత్తంలో నగదు దొంగిలిస్తున్న పనిమనిషి చేతివాటానికి డైమండ్ నల్లపూసల గొలుసు చెక్ పెట్టింది. సదరు చోరీ ఫిర్యాదుపై మంగళగిరి రూరల్ పోలీసులు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేశారు. నిందితులు దొంగిలించిన నగదును, చోరీ నగదుతో కొనుగోలు చేసిన వస్తువులను రికవరీ చేసి మీడియాకు ప్రదర్శించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి చోరీ ఘటనకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. ఈ సమావేశంలో మంగళగిరి రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వెంకట్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విజ్ఞాన్‌లో ఘనంగా కబడ్డీ పోటీలు ప్రారంభం



విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల కబడ్డీ టోర్నమెంట్ విజ్ఞాన్ డిగ్రీ కాలేజ్, పలకలూరులో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వివిధ డిగ్రీ కళాశాల నుంచి 18 కబడ్డీ టీములు పాల్గొన్నాయి. ఈ పోటీలను విజ్ఞాన్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వి.అనురాధ, విజ్ఞాన్ నిరుల ప్రిన్సిపాల్ పి.రాధిక, యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ పీపీఎస్ పాల్ కుమార్, నాగార్జున యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పాతూరి శ్రీనివాస్, నాగార్జున యూనివర్సిటీ టీం సెలక్షన్ కమిటీ మెంబర్స్ గణేష్, ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా చాలా అవసరమని తెలియజేశారు. నిరుల ప్రిన్సిపాల్ పాతూరి రాధిక మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉంటారని తెలియజేశారు. పీపీఎస్ పాల్ కుమార్ మాట్లాడుతూ ఈ పోటీలలో గెలిచినటువంటి టీమ్స్‌కి యూనివర్సిటీలో నగదు ప్రోత్సాహంతో పాటు మార్కులను కూడా ఇస్తామన్నారు. ఈ పోటీలను సెక్రటరీ ప్రతాప్, హరికృష్ణ ఆర్గనైజింగ్ చేశారు.

అమరవీరులకు నివాళులర్పించడం మనందరి బాధ్యత : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజల, ధన, మాన, ప్రాణాలను కాపాడడంలో ఎటువంటి సంకోచం లేకుండా పోలీసులు ముందుకు వెళతారని, అటువంటి పోలీసుల త్యాగాలను గుర్తు చేసుకోవడం, అమరులకు నివాళులు అర్పించడం మనందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా స్థానిక జిల్లా కోర్టు సర్కిల్ వద్ద వున్న అమరవీరుల స్థూపం దగ్గర కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణ రావు పుష్పగుచ్ఛాలు వుంచి ఘనంగా నివాళులు అర్పించారు. కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ స్మృతి పరేడ్‌కు హాజరై, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ ఒకరి కోసం చేసే త్యాగం ఉన్నతమైనదైతే ప్రజారక్షణ కోసం చేసే త్యాగం మహోన్నతమైనదన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ప్రజల రక్షణ కల్పిస్తూ ప్రాణాలు కోల్పోయిన పోలీసు అధికారుల ధైర్యసాహసాలు దేశభక్తి మరియు విధేయతలను మనము గుర్తుంచుకోవాలన్నారు. అమర వీరుల కుటుంబాలకు వారికి కలెక్టర్ నాగలక్ష్మి, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌లు నగదు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీనివాస రావు, క్రైమ్ అదనపు ఎస్పీ సుప్రజ, హొంగార్డు కమాండెంట్ ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, ఈస్ట్ డివిజన్ డిఎస్‌పి అబ్దుల్ అజీజ్, వెస్ట్ డిఎస్పి జయరామ్, ట్రాఫిక్ డియస్పి రమేష్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, CHEKURU KAVYA CHOWDARY (Old Name), D/o. Chekuru Gopinadh, Resident of Flat No.15, Venkatesh Estate 1st Lane 2nd Cross, Chandramouli Nagar, Guntur, Guntur District - 522007, Andhra Pradesh. I have changed my name as CHEKURU KAVYA (New Name) D/o. Chekuru Gopinadh. Hereafter my name is known as CHEKURU KAVYA (New Name) D/o. Chekuru Gopinadh.

CHANGE OF NAME

I, PRAVEENA MOLDI REDDY (Old Name), W/o. Moldireddy Sudhakar Reddy, Resident of Flat No.301, Korrapati Enclave, Lane No 2, Rajendra Nagar, Guntur, Guntur District - 522006, Andhra Pradesh. I have changed my name as GUMMALLA PRAVEENA (New Name) W/o. Moldireddy Sudhakar Reddy. Hereafter my name is known as GUMMALLA PRAVEENA (New Name) W/o. Moldireddy Sudhakar Reddy.

Protium ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది) నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి)
బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం, ది వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా,
కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

స్థిర ఆస్తి యొక్క భౌతిక స్వాధీనత నోటీసు
ఎవరికైతే సంబంధించినదో వారికి

ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇక మీదట "ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్" గా చదువుకొనునది) అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (సర్ఫేశీ చట్టం) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 3తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీతలు **శరవణ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు సహ-రుణగ్రహీతలు 1.వట్టికూటి సైదారావు 2. సందీప వట్టికూటి 3.శరవణ్ స్పైసెస్** లకు లోన్ ఎకౌంట్ నెం. GS032LAP736127 కు సంబంధించి తనఖా ఆస్తి అనగా... గుంటూరు జిల్లా, పెదకూరపాడు ఎస్.ఆర్.ఓ పరిధి, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న తేదీ: 20/4/2018 నాటి అప్లికేషన్ నం. NLCR11800014769 ద్వారా వ్యవసాయభూమి నుంచి వ్యవసాయేతర భూమిగా మార్పుచేయబడినది ఆర్.ఎస్.నం.557.బి, తదుపరి సర్వే నం.557/బి1, రెవిన్యూ రికార్డుల ప్రకారం ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947 నందు ఏసి 0.40 సెంట్లు లేదా 1936 చదరపు గజాల విస్తీర్ణపు మార్పుచేసిన బహిరంగ స్థలం మొత్తంగా. హద్దులు: తూర్పు: ఆర్&బి రోడ్డు, దక్షిణం: సర్కార్ కందవా డొంక రోడ్డు, పడమర: జవ్వాజి శ్రీహరిరావుకు చెందిన భూమి, ఉత్తరం: షా రమేష్‌కుమార్ జైన్‌కు చెందినభూమి. కి గాను నోటీసులో ప్రస్తావించబడినట్లుగా **సెప్టెంబరు 08, 2023 నాటికి రూ.2,09,75,075.74/- (రెండు కోట్ల తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల డెబ్బైనాలుగు పైసలు మాత్రమే)** ప్లస్ భవిష్యత్తు వడ్డీ & ఇతర చార్జీలు వగైరాతో కలిసి నోటీసు అందిన **60 రోజుల్లోగా** తిరిగి చెల్లించ వలసిందిగా పిలుపునిస్తూ **సెప్టెంబరు 12, 2023 న డిమాండ్ నోటీసు** జారీ చేయడమైనది. రుణగ్రహీత మరియు పైన పేర్కొన్న ఇతరులు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 14 కింద తమకు కల్పించిన అధికారాలను వినియోగించి గౌరవ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్, గుంటూరు వారు చట్టంలోని సెక్షన్ 14కింద ఈ క్రింద పేర్కొన్న ప్రదేశంలో హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు 20/09/2024న సిఆర్ఎల్. ఎం.పి. నెం. 451/2024లో కోర్టు కమిషనర్‌గా ఉన్న న్యాయవాది ఎస్కే మస్తాన్ వలికి ఉత్తర్వులు జారీ చేయడమైనదని దీని ద్వారా ప్రత్యేకంగా రుణగ్రహీత, పైన పేర్కొన్న ఇతరులకు మరియు సాధారణంగా ప్రజలకు నోటీసు ఇవ్వడమైనది.
కోర్టు కమీషనర్ 20.10.2024న ఇక్కడ వివరించిన తనఖా ఆస్తిని భౌతికంగా స్వాధీనం చేసుకున్నారు మరియు తనఖా ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారికి అప్పగించారు. అదీగాక ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ బకాయిల రికవరీ కోసం బహిరంగ వేలం ద్వారా పేర్కొన్న ఆస్తిని విక్రయించే ప్రక్రియలో ఉంది.
ఏ న్యాయస్థానం/ట్రిబ్యునల్ ద్వారా ఎటువంటి స్టే/ఇంజెక్షన్ ఆర్డర్‌ను ఆమోదించలేదని మరియు స్పష్టమైన టైటిల్‌ను కలిగి ఉన్నారని మరియు భారం నుండి విముక్తి పొందారని సాధారణంగా ప్రజలకు తెలియజేస్తున్నాము.
ఆ ఆస్తిపై ఆసక్తి ఉన్న వ్యక్తులు వార్తాపత్రికలో ప్రకటన ఇవ్వడం ద్వారా ప్రొటియమ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రక్రియ ప్రారంభించినప్పుడు వేలంలో పాల్గొనవచ్చు. (హామీగా పెట్టిన ఆస్తిని విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి సర్ఫేసీ చట్టం, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ 8 యొక్క నిబంధనను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది)

స్థిర ఆస్తి వివరాలు: గుంటూరు జిల్లా, పెదకూరపాడు ఎస్.ఆర్.ఓ పరిధి, పెదకూరపాడు మండలం, పెదకూరపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న తేదీ: 20/4/2018 నాటి అప్లికేషన్ నం. NLCR11800014769 ద్వారా వ్యవసాయభూమి నుంచి వ్యవసాయేతర భూమిగా మార్పుచేయబడినది ఆర్.ఎస్.నం.557.బి, తదుపరి సర్వే నం.557/బి1, రెవిన్యూ రికార్డుల ప్రకారం ప్రస్తుత సర్వే నం.557/బి1/ఎ, పాత పట్టా నం.4947 నందు ఏసి 0.40 సెంట్లు లేదా 1936 చదరపు గజాల విస్తీర్ణపు మార్పుచేసిన బహిరంగ స్థలం మొత్తంగా. హద్దులు: తూర్పు: ఆర్&బి రోడ్డు, దక్షిణం: సర్కార్ కందవా డొంక రోడ్డు, పడమర: జవ్వాజి శ్రీహరిరావుకు చెందిన భూమి, ఉత్తరం: షా రమేష్‌కుమార్ జైన్‌కు చెందినభూమి.

తేదీ: 20.10.2024 ప్రొటియం ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున
ప్రదేశం: గుంటూరు (అధీకృత అధికారి)

విశాలాంధ్ర

మహిళల పక్షపాతి కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: రాష్ట్రంలో మహిళల పక్షపాతి ప్రభుత్వం ఉందంటే అది కేవలం ఎన్డీయే కూటమి ప్రభుత్వమే నని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళ మాధవి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి మహిళలకు పెద్దపీట వేస్తూ వస్తున్నదని, అన్న నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారని, చట్ట సభలో చోటు కల్పించారని గుర్తు చేశారు. 2024 ఎన్నికల హామీలో భాగంగా సూపర్ సిక్స్ హామీలలో భాగమైన మహాశక్తి పథకం కింద సంవత్సరానికి 3గ్యాస్ సిలెండర్ లను ఉచితంగా ఇవ్వబోతున్నామన్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థుల దుర్మరణం బాధాకరం: జమీల్ అహ్మద్ బేగ్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కృష్ణా జిల్లా గన్నవరం మండలం మాదలవారిగూడెంలో స్నానానికి వెళ్లి ఈతకొడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు ఇద్దరు మృతి చెందడం బాధాకరమని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో అన్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో లింగయాస్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న నలుగురు విద్యార్థులు స్నానానికి వెళ్ళి క్వారీ గోతుల్లో మృతిచెందడం విచారకరమని అన్నారు. మృతి చెందిన పగడాల దుర్గాప్రసాద్(తిరువూరు), జగ్గరాజు వెంకటేష్ రాజు(హైదరాబాద్)లకు నివాళులర్పించారు. ఆ విద్యార్థుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రభుత్వం విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

దస్తగిరమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి

విశాలాంధ్ర-దుగ్గిరాల: బద్వేల్లో ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన మైనార్టీ వర్గానికి చెందిన ఇంటర్ విద్యార్థి దస్తగిరమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవడంతోపాటు నిందితుడిని కఠినంగా శిక్షించాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని డిమాండ్ చేశారు. సోమవారం దుగ్గిరాల ముర్తుజానగర్లో మీడియాతో ఆయన మాట్లాడుతూ గత కొంత కాలంగా రాష్ట్రంలో బాలికలు, మహిళలపై లైంగిక దాడులు హత్యలు, అత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయన్నారు. రాష్ట్రంలో బాలికలు, మహిళల రక్షణ కోసం మరింత పటిష్ఠ చర్యలు చేపట్టాలన్నారు. ఇలాంటి అమానుష సంఘటనలు పునరావృతం కాకుండా చట్టపరమైన కేసులు నమోదు చేసి వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలి

విశాలాంధ్ర-నరసరావుపేట: ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్)కు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను ఆయన స్వీకరించారు. జిల్లాలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన 105 మంది అర్జీదారులు తమ వినతులను అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కారం అవుతాయానే నమ్మకంతో నలుమూల ప్రాంతాల నుంచి అర్జీదారులు ఇక్కడకి వస్తుంటారని అన్నారు. అటువంటి వారి సమస్యలను సావధానంగా విని, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, ఆ పరిష్కారంతో అర్జీదారు సంతృప్తి చెందాలని సూచించారు. ఇందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిష్కారం చూపాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జేసీ సూరజ్, డీఆర్వో వినాయకం, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పీడిత ప్రజల హక్కుల కోసం ఉద్యమించిన సాయిబాబా: వేముల

విశాలాంధ్ర-దాచేపల్లి : పీడిత ప్రజలు, ఆదివాసుల హక్కుల కోసం ఉద్యమించిన ప్రొఫెసర్ సాయిబాబా ఆశయాలను ఆచరణలో ముందుకు తీసుకెళ్తామని సీపీఐ సీనియర్ నాయకుడు, ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి అన్నారు. భారత్ బచావో ఆంధ్రప్రదేశ్ శాఖ కృష్ణా, గుంటూరు జిల్లల విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి కోలా నవ జ్యోతి ఆధ్వర్యంలో ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ నిర్వహించారు. నారాయణపురంలోని అమరవీరుల స్థూపం వద్ద ఎస్టీయూ దాచేపల్లి మండల శాఖ కార్యాలయంలో నిర్వహించిన సభకు కోలా నవజ్యోతి అధ్యక్షత వహించారు. సీపీఐ నేత వేముల వెంకటరెడ్డి మాట్లాడుతూ 90 శాతం అంగవైకల్యంతో ఉన్న ప్రొఫెసర్ సాయిబాబాను కేంద్ర ప్రభుత్వం అక్రమంగా జైల్లో పెట్టి తీవ్ర అనారోగ్యం పాలు చేసినట్లు ఆరోపించారు. అయినప్పటికీ అణగారిన వర్గాలపై జరుగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా ఆయన చేస్తున్న పోరాటాన్ని ఆచరిస్తూ ముందుకు తీసుకెళ్లడమే మనమంతా ఆయనకిచ్చే నిజమైన నివాళి అన్నారు. పీడీఎం నాయకుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఊపా చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీని ద్వారా జైళ్లలో మగ్గుతున్న వేలాది మంది రాజకీయ నాయకులకు ఇప్పటికైనా విడుదల చేయాలని కోరారు. అనంతరం కొవ్వొత్తులతో సాయిబాబాకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నేత నాగేంద్ర యాబు, బీసీ విభాగం నాయకుడు భీమవరపు కోటేశ్వరరావు, సీపీఐ సీనియర్ నాయకులు కొమెర వెంకట్రావు, మందపాటి రమణారెడ్డి, బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, టీడీపీ ఎస్సీ విభాగం నేత చిలుముల దుర్గారావు పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉద్యోగుల ,ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చొరవ చూపి ఉద్యోగుల సమస్యలపైన క్యాబినెట్ సబ్ కమిటీని నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ)గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా కోరారు. ఈ మేరకు సోమవారం గుంటూరు మెడికల్ కాలేజ్ నందు ఉన్న ఏపీ జీఈఎ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా చాంద్‌బాషా మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను, జీపీఎఫ్ బకాయిలు, సరెండర్ లీవ్ బిల్లులు, ఏపీజీఎల్ఐ బకాయిలు తక్షణమే చెల్లించే విధముగా చర్యలు చేపట్టాలన్నారు. ఉద్యోగుల సమస్యలపై పరిష్కరించుటకు క్యాబినెట్ సబ్ కమిటీని నియమించి దానిలో ఐఆర్, డిఏ, పీఆర్సీ 12వ వేతన సవరణ సంఘం తదితర అంశాలపై చర్చించాలన్నారు. వీటితో పాటు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం గురించి కూడా చర్చించి నిర్ణయం తీసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవిఎస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదిరి, జిల్లా సంయుక్త కార్యదర్శి మణికంఠ, నగరశాఖ సంయుక్త కార్యదర్శి లక్ష్మీనారాయణ, నగరశాఖ కోశాధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆధార్ సెంటర్లు ఏర్పాటు

విశాలాంధ్ర-నూజెండ్ల : మండలంలో ఈ నెల 22 నుండి 25వ తారీకు వరకు సచివాలయాలలో ఆధార్ సెంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పావులూరి ఉమాదేవి తెలిపారు. ఈ నెల 22వ తేదీన ఉప్పలపాడు, జంగాలపల్లి, 23న కంభంపాడు, తలార్లపల్లి, 24న పమిడిపాడు, ములకలూరు, 25న పమిడిపాడు, పువ్వాడలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ ప్రక్రియ నిర్వహిస్తారని, ఈ ప్రక్రియలో భాగంగా ఆధార్ బయోమెట్రిక్, కొత్త ఆధార్ కార్డు నమోదు, ఆధార్‌కి ఫోన్ నెంబర్ లింక్ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల పరిధిలోని పాటిబండ్ల ఆర్సీఎం హైస్కూలు పాఠశాల నందు జిల్లా అంధత్వ నివారణ పల్నాడు జిల్లా వారి ఆధ్వర్యంలో డాక్టర్ పీవీడీ శివ రామారావు, ప్రాథ మిక ఆరోగ్య కేంద్రం అత్తులూరు వారి సమక్షంలో కంటి పరీక్షలను నిర్వహించారు. 165 మంది విద్యార్థినీ, విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా నలుగురికి దృష్టి లోపం ఉన్నట్లు నిర్ధారించారు. వారికి ఉచితంగా కళ్ళ జోళ్లు ఇస్తారు. పది మందికి చిన్న నేత్ర వ్యాధులకు చికి త్స చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు సిస్టర్ విజయ కుమారి, ఉపాధ్యాయులు నాగభూషణ్ రెడ్డి, ఏఎన్ఎం.నూర్జహాన్, ఆశా వర్కర్లు రమీజా, మల్లేశ్వరి, సుజాత, పద్మావతి పాల్గొన్నారు.

26 నుంచి టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర-అమరావతి: తెలుగుదేశం పార్టీ నీ గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేసేందుకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఈనెల 26వ తేదీ నుంచి నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించవలసినదిగా ఆయా నియోజవర్గ మండల నాయకులను ఆదేశించారు. ఆసక్తి కలిగిన ప్రతి ఒక్క యువతి యువకులను పార్టీ సభ్యులుగా చేర్పి పార్టీ బలోపేతానికి దోహదపడాలని కోరారు.

పొన్నెకల్లు రహదారిని పునర్ నిర్మించండి

విశాలాంధ్ర-తాడికొండ : అడ్డరోడ్డు, పొన్నెకల్లు గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారిని పున:నిర్మించాలని ఆటో వర్కర్లు కోరుతున్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక అడ్డ రోడ్డు సెంటర్‌లో సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో వర్కర్లు మాట్లాడారు. రెండు కిలోమీటర్ల దూరం ఉన్న పొన్నెకల్లు రహదారి పూర్తిగా అధ్వాన స్థితికి చేరిందన్నారు. అమరావతి రాజధాని రావడంతో వాహనాల, ప్రయాణికుల రద్దీ పెరిగిందన్నారు. రహదారి శిథిలావస్థకు చేరిన అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసిన తమ మాటను పెడచెవిన పెడుతున్నారని అన్నారు. ఆటోవాలాల జీవనం సైతం దెబ్బతింటుందని తమకు బ్రతుకు భారంగా మారిందన్నారు. రహదారి గోతుల మయంగా మారడంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, వాహనాలు సైతం దెబ్బతింటున్నాయని అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారిని త్వరితగతిన పూర్తిచేయాలని ఆటో వర్కర్లు కోరుతున్నారు. కార్యక్రమానికి సీపీఐ తాడికొండ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ళ శివశంకర్ రావు నాయకత్వం వహించారు.

గడువులోగా ఫిర్యాదులు పరిష్కరించాలి: సంయుక్త కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందించిన ఫిర్యాదులను నిర్దేశిత గడువులోగా సత్వరమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, ఎం.గంగ రాజు, డిఆర్‌ఓ పెద్ది రోజా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 190 అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ జిల్లా జట్టుకు తొమ్మిది మంది బాలికలు

విశాలాంధ్ర-శావల్యాపురం: స్థానిక జడ్పీ పాఠశాలకు చెందిన తొమ్మిది మంది బాలికలు బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపిక పోటీలలో అత్యున్నత ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు హెచ్ఎం బొడ్డపాటి విజయలక్ష్మి సోమవారం తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ ఈనెల 20న గుంటూ రులోని ఎన్టీవో హోమ్స్ గ్రౌండ్స్ నందు జరిగిన సీనియర్ మహిళల బాల్ బ్యాడ్మింటన్ జిల్లాజట్టు ఎంపిక పోటీల్లో పాఠశాల్లోని సీనియర్ ఇంటర్ బాలికలు సమీర, కావ్య, జూనియర్ ఇంటర్ బాలికలు లూథియా, దివ్య, దేవమణి, స్రవంతి, 10వతరగతి బాలిక రత్నకీర్తన, పూర్వ విద్యార్థినులు లిఖిత, బసవరాణి రాణించి ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. నవంబరు 8నుండి 10వరకు నంద్యాల్లో జరగనున్న 9వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో తొమ్మిదిమంది బాలికలు పాల్గొంటార న్నారు. పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ పాటిబండ్ల శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా వీరంతా బాగా రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బాలికలను, వారికి ఉత్తమ శిక్షణనిచ్చిన పాఠశాల పీడీ రాగుల రాధా కృష్ణమూర్తిలను స్టాఫ్ సెక్రటరీ బీవీ నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు శ్రీనివాసరాజు, భువనేశ్వరి, విమలకుమారి, కవిత, కిరణ్మయి, నిర్మల, రవికుమార్, శ్రీనివాసరావు, సురేష్, శ్రీకృష్ణ, అబ్దుల్లా తదితరులు అభినందించారు.

జాతీయ రెజ్లింగ్ పోటీలకు రాష్ట్ర జట్లు పయనం

విశాలాంధ్ర-విజయవాడ స్పోర్ట్స్ : ఈ నెల 23 నుంచి 27 వరకు ఉత్తర ప్రదేశ్ లోని మీరట్ లో జరిగే స్కూల్ గేమ్స్ అండర్ -19 రెజ్లింగ్ బాల బాలికల జాతీయ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ జట్లు సోమవారం పయన మయ్యాయని ఎన్ టీ ఆర్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి ఏం.శ్రీనివాసరావు తెలిపారు.పోటీల్లో పాల్గొనే జట్లుకు రాష్ట్ర ప్రభుత్వం కిట్స్, టి. ఎ, డి. ఎ అందజేసిందని తెలిపారు.సమగ్ర శిక్ష ద్వారా క్రీడాకారులకు అన్ని వనరులు సమకూర్చినట్టు ఆయన తెలిపారు

బాలుర జట్టు..

బి.గౌతం కుమార్, ఎం.లక్ష్మి నారాయణ(కృష్ణా), జి గ్రీష్మంత్,ఎస్.వంశీ, పి.వెంకట సాయి చరణ్(నెల్లూరు), బి. శాంటూ ,బి.యశ్వంత్ కుమార్ ,వై .రంగా స్వామి (అనంత పురం), డి.ధనుష్(చిత్తూరు), పి శ్రవణ్ తేజ(తూర్పు గోదావరి)

బాలికల జట్టు...

కె. కేసియ, కె.కమల (విశాఖ),రెడ్డి జీవన, ఆర్.లక్ష్మి లావణ్య, పి.గ్రేసీ, పి.సౌమ్య(చిత్తూరు), సి హెచ్ పూజ యాదవ్,ఆర్ లక్ష్మి ప్రసన్న,వి ఉమ(నెల్లూరు), కె.దివ్య(కృష్ణా) ఇరు జట్లు కు కోచ్ లుగా బి.ఉదయ కుమార్, కె వెంకట కృష్ణ (నెల్లూరు), పి.ఆనంద్ కుమార్(గుంటూరు) మేనేజర్ గా పి.సుధ(సుళ్ళూరు పేట) లు వ్యవహరిస్తున్నారని శ్రీనివాసరావు తెలిపారు.

యువ సంఘం దరఖాస్తుల స్వీకరణకు గడువు పెంపు

25వ తేది వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం

విశాలాంధ్ర-విజయవాడ: ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబీఎస్బీ) కార్యక్రమం కింద విద్యా మంత్రిత్వ శాఖ ప్రారంభించిన ప్రత్యేక కార్యక్రమంయువ సంఘంలో పాల్గొనడానికి దరఖాస్తుల స్వీకరణ తేదీని పొడిగింపు చేస్తున్నట్టు విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా భారతదేశం అంతటా వేలాది మంది యువతకు తమ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం కలుగుతుందన్నారు. ఇది యువ సంఘం 5వ దశ అన్నారు. ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌లు 25 అక్టోబర్, 2024 వరకు తెరిచి ఉంటాయని, 18-30 సంవత్సరాల వయస్సు కలిగి , ఆసక్తి గల అభ్యర్థులు, ప్రధానంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్ వైకేఎస్ వలంటీర్లు, ఉపాధి, స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు మొదలైనవారు గడువు కంటే ముందే యువ సంఘం పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. ఆన్‌లైన్ కోర్సులు, నైపుణ్యాభివృద్ధిసంస్థలలో నమోదు చేసుకున్న వారితో సహా క్యాంపస్ వెలుపల అభ్యసించే యువత కూడా నమోదు చేసుకోవచ్చునని చెప్పారు."దాదాపు 5-7 రోజుల పాటు జరిగే ఈ పరివర్తన ప్రయాణం ద్వారా విద్యార్థులు, యువ నిపుణులు దేశం గురించి, దాని ప్రజల గురించి, తమ గురించి కూడా తెలుసుకోవడానికి ఇది ఒక ఉత్తేజకరమైన అవకాశం గా నిలుస్తుందన్నారు. పాల్గొనే అభ్యర్థులు, భారతదేశ వైవిధ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి, సాంస్కృతిక-సామాజిక సారూప్యతలను, సవాళ్లను గుర్తించడానికి, సమస్యలను పరిష్కరించడానికి లేదా వారి వృత్తిపరమైన, విద్యా రంగాల నైపుణ్యం ద్వారా అవకాశాలను పొందేందుకు సమగ్ర పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి యువసంఘం అనుమతిస్తుందన్నారు. వివిధ ప్రాంతాల గురించి తెలుసుకోవటం, అవగాహన మెరుగుపరుచుకోవడం ద్వారా భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సంబంధాలను మరింతగా పెంచడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యం అన్నారు. యువ సంఘం పర్యటనల ద్వారా, దీనిలో పాల్గొనేవారు స్థానిక వారసత్వం, భౌగోళికం, అభివృద్ధి మైలురాళ్ళు, వారి రాష్ట్రాలు ఇటీవల సాధించిన విజయాలను లోతుగా తెలుసుకుంటారన్నారు. ఐదు విస్తృత ప్రాంతాలలో అనేక రకాలుగా అవగాహన మెరుగుపరుచుకోవడానికి ప్రోత్సహించబడుతుందన్నారు. పర్యాటకం, సాంప్రదాయాలు, అభివృద్ధి, ప్రజల నడుమ అనుసంధానం, టెక్నాలజీ తదితర అంశాలపై అనుభవ పూర్వకమైన అభ్యాసంకి తోడ్పడుతుందని వివరించారు.

పావని కన్స్ట్రక్షన్స్ సౌజన్యంతో

23 నుంచి డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్-6

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రాణదాతలైన వైద్యులకు ఆటవిడుపుగా రూపుదిద్దుకున్న డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్-6కు రంగం సిద్ధమైంది. డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరగనున్న డీపీఎల్-6 ట్రోఫీ, ఆటగాళ్ల జెర్సీలను మాజీ మంత్రి, కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆవిష్కరించారు. పెనమలూరులోని పావని సోలిటైర్ లగ్జరీ హౌసింగ్ కమ్యూనిటీ నందు ఆదివారం జరిగిన కార్యక్రమంలో, డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ సీజన్-6ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, విధి నిర్వహణ లో నిరంతరం తలమునకలై ఉండే వైద్య నిపుణు లకు డీపీఎల్ ద్వారా పునరుత్తేజం లభిస్తుందని అన్నారు. పలు హాస్పిటళ్లు, అనేక మంది వైద్యులతో సమన్వయం చేసుకుని ఈ తరహా భారీ క్రికెట్ క్రీడా సంరంభాన్ని నిర్వహించడం అభినం దనీయమని తెలిపారు. డీపీఎల్ సీజన్-6 టైటిల్ స్పాన్సర్ గా వ్యవహరిస్తున్న పావని కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో రూపుదిద్దుకుంటున్న పావని సోలిటైర్ ప్రాజెక్టును డాక్టర్ కామినేని ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం, పావని కన్స్ట్రక్షన్స్ చైర్మన్ పాకలపాటి వీర రాఘవరావు మాట్లాడుతూ, నగరంలో 12 ప్రముఖ హాస్పిటల్స్ ఫ్రాంఛైజీలుగా ఉన్న ఈ మెగా ఈవెంట్ నందు 160 మంది వైద్య నిపుణులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ నెల 23వ తేదీ నుంచి డీపీఎల్-6 క్రికెట్ పోటీలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. దీపావళి నేపథ్యంలో.. 'ఫెస్టివల్ ఆఫ్ లైట్స్.. ఫెస్టివల్ ఆఫ్ సిక్సెస్'గా డీపీఎల్ జరుగుతుందని తెలిపారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో మొట్టమొదటిసారిగా, పావని సోలిటైర్ లగ్జరీ హౌసింగ్ కమ్యూనిటీ అనేక ప్రత్యేకతలతో రూపుదిద్దుకుంటోందని వివరించారు. పూర్తి పర్యావరణ అనుకూలంగా, అత్యాధునిక సౌకర్యాలతో, అత్యద్భుతంగా సోలిటైర్ ను తీర్చిదిద్దుతున్నామని అన్నారు. మొత్తం 1.5 ఎకరాల విస్తీర్ణంలో, బహుళ సౌకర్యాలతో 78 లగ్జరీ అపార్టుమెంట్లతో ఈ ప్రాంతానికే తలమానికంగా పావని సోలిటైర్ నిలుస్తుందన్నారు. నగరంలోని వైద్య నిపుణుల కోసం ఈ ప్రాజెక్టులో ప్రత్యేక ఆఫర్లను అందిస్తున్నామని వీర రాఘవరావు ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్స్ స్పోర్ట్స్ అకాడమీ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రశాంత్ కుమార్, ప్రస్తుత ప్రెసిడెంట్ డాక్టర్ కార్తీక్ తుమ్మల, పావని కన్స్ట్రక్షన్స్ డైరెక్టర్ డాక్టర్ సాయి శ్రీ హర్ష పాకలపాటి, డీపీఎల్-6లో పాల్గొంటున్న 12 ఫ్రాంఛైజీల సభ్యులు పాల్గొన్నారు.

విశ్రాంత ఎస్ఐకు సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): పోలీసు అమరువీరుల దినోత్సవం సందర్భంగా బీఆర్‌టీయస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో విశ్రాంతి సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.చెన్నారెడ్డిని ఘనంగా సత్కరించారు. క్లబ్ అధ్యక్షులు, వాకర్స్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మదేశం వసంత్‌కుమార్ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను స్మరించుకునే సందర్భంగాలో మిత్రులు చెన్నారెడ్డిని సత్కరించడం జరిగిందన్నారు. చెన్నారెడ్డి మాట్లాడుతూ పోలీసు డే పురస్కరించుకుని తనను సత్కరించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ రీజియన్ కార్యదర్శి కొండాగుంట రాము, గుర్రం ఏడుకొండలు, వైస్ ప్రెసిడెంట్ పోతుల విల్సన్‌రాజు పాల్గొన్నారు.

బిగ్ దీపావళి విక్రయాలను ఆవిష్కరించిన షాప్సీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతూ, అధిక విలువ గల ఇ-కామర్స్ వేదికైన ఫ్లిప్కార్ట్ వారి షాప్సీ, ఈనెల 29 వరకూ సాగే బిగ్ దీపావళి సేలుతో తమ వినియోగదారులను మరోసారి ఆనందింప చేస్తోంది. గ్రాండ్ షాప్సీ మేళా, ది బిగ్ బిలియన్ డేస్ సేల్స్, ప్రస్తుతం జరుగుతున్న దీపావళి స్వాగత్ సేల్ ల విజయాల నేపథ్యంలో కొనసాగుతున్న ఈ పండుగ అమ్మకాలు అసాధారణమైన ఎంపికతో కూడిన డీల్స్ ను అందిస్తాయని హామీ ఇచ్చింది. 20 లక్షలకు పైగా పండుగ నిత్యావసరాలతో, కొనుగోలుదారులు భారతదేశం యొక్క ప్రకాశవంతమైన, వైవిధ్యమైన సంప్రదాయాలను ప్రతిబింబించే ప్రత్యేకమైన ఉత్పత్తులను కనుగొనవచ్చు. ఈ దీపావళి, పండుగ సీజన్ యొక్క స్ఫూర్తిని నిజంగా జరుపుకునే అసమానమైన షాపింగ్ అనుభవాన్ని అందించడానికి షాప్సీ కట్టుబడి ఉంది.

శానిటేషన్‌పై శ్రద్ధ అవసరం : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో ప్రజల త్రాగునీటి, రోడ్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. సోమవారం రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే స్వగృహంలో ప్రజల నుండి సమస్యల అర్జీలను స్వీకరించారు. గుడివాడ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాన్నారు.

కేబీఎన్‌లో ఉచిత స్కూటీ డ్రైవింగ్‌పై శిక్షణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): కాకరపర్తి భావనారాయణ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా ఈ నెల 25వ తేదీ నుంచి స్కూటీ డ్రైవింగ్‌పై శిక్షణను ఇవ్వనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీ కృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా శిక్షణకు రూపొందించిన పోస్టర్‌ను హిందూహైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వీ నారాయణరావు సోమవారం ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. డాక్టర్ జీ కృష్ణవేణి మాట్లాడుతూ తమ కళాశాల ఉమెన్ స్టడీ సెంటర్ ఆధ్వర్యంలో రెండు దశాబ్దాల కాలంగా మహిళలకు వివిధ చేతి వృత్తులకు సంబంధించి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదే క్రమంలో మహిళలకు స్కూటీ డ్రైవింగ్‌లో ఉచితంగా శిక్షణను అందిస్తున్నామని తెలిపారు. మహిళల్లో ఆత్మస్థైర్యంతో పాటుగా ధైర్యంగా ముందుకు దూసుకుపోవటానికి అవసరమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ శిక్షణా తరగతులకు సంబంధించి కళాశాల కార్యాలయంలో సంప్రదిం చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్ ఉమెన్ స్టడీ సెంటర్ కన్వీనర్ వీ శైలజ తదితరులు పాల్గొన్నారు.

టీచర్స్‌ను గౌరవించిన ప్రభుత్వం : ఎమ్మెల్యే



విశాలాంధ్ర-కంచికచర్ల: రాష్ట్రంలో విశ్రాంతి ఉపాధ్యాయులతో టీచర్ల ను ఎన్డీఏ ప్రభుత్వం ఎంతగానో గౌరవిస్తుందని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు.స్థానిక మండల పరిషత్ కారణందు గల రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఎమ్మెల్యేగా ఎన్నికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యను సోమవారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లా డుతూ గత వైసీపీ ప్రభుత్వం హయాంలో అడ్డగోలు జీవోల టీచర్స్ తో పాటు విశ్రాంతి ఉపాధ్యాయులు కూడా ఏడిపించడం జరిగిందన్నారు. మండల టిడిపి పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు,గుర్రం రామకృష్ణ,స్టేట్ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజీ పూడిక తీత

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వానపాముల గ్రామంలో సీసీ రోడ్ల ప్రక్కన కచ్చ డ్రైన్లు జెసిబి తో బాగు చేస్తున్నట్లు ఎంపీడీవో టీ సీతా మహాలక్ష్మి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల పల్లె పండుగ వారోత్సవాలలో ఆ గ్రామస్తులు పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా దృష్టికి తీసుకెళ్లిన మరోసటి రోజు నుండి ఆ గ్రామంలో జెసిబి తో డ్రైయిన్ లను పూడిక తీసి బాగు చేస్తున్నట్లు ఎంపీడీవో వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఈవోపీఆర్డి వంగ శ్రీనివాస్ (వంశీ) పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటు నమోదు చేసుకోవాలి : శివ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎమ్మెల్సీ ఎన్నికల పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలని తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ పేర్కొన్నారు. చల్లపల్లి మండలంలోని యార్లగడ్డ, పురిటిగడ్డ, పాగోలు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉపాధ్యాయులకు ఫారం 18ను అందజేశారు. నవంబర్ 6తో నమోదు గడువు ముగియనుండటంతో త్వరితగతిన నమోదు చేసుకోవాలని సూచించారు. 22న ఏటీఎం సెంటర్‌లో ఎమ్మెల్సీ ఓటరు నమోదు శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టభద్రులు ఈ శిబిరంలో ఓటు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పైడిపాముల స్వప్న, రాజులపాటి అంకమ్మ మాజీ ఎంపీటీసీ దేవభక్తుని గోపాలకృష్ణ , పురిటిగడ్డ గ్రామ టిడిపి అధ్యక్షుడు కైతేపల్లి నాగ శీను బాబు, యార్లగడ్డ టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు తొట్టెంపూడిశివ పాండురం గారావు, పాగోలు గ్రామ టిడిపి అధ్యక్షులు మేక వెంకటేశ్వరరావు, బావి శెట్టి కనకదుర్గ, తొట్టెంపూడి రాధాకృష్ణ , బొబ్బా వెంకటేశ్వరరావు, బెజవాడ శివ, వాకా మారుతీ రావు, పాగోలు పున్నారావు, పెనుమూడి బ్రహ్మం, పెనుమూడి జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేనలో చేరడం శుభపరిణామం : సామినేని

విశాలాంధ్ర-ఏ కొండూరు : ఇటీవల జనసేన పార్టీలో చేరిన ప్రభుత్వ మాజీ చీఫ్ వీప్ జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానును తిరువూరు నియోజకవర్గ నాలుగు మండలాల జనసేన నాయకులు సామినేని ఉదయభానును సోమవారం జగ్గయ్యపేటలోని ఆయన స్వగృహంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సామినేని ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరడం శుభ పరిణామన్నారు. జనసేన పార్టీని తిరువూరు నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా మొదటినుండి పార్టీనే నమ్ముకుని కష్టపడుతున్న ప్రతి జన సైనికుడికి పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరువూరు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త ఎం శ్రీనివాసరావు ఎల్ విజయ్ సిహెచ్ చెన్నారావు పి సతీష్ జి నరసింహారావు ఎం. సాయి కృష్ణ జి రామకృష్ణ వి అరుణ్ నాలుగు మండలాలకు చెందిన జనసేన జన సైనికులు నాయకులు పాల్గొన్నారు.

జనసేనలో చేరిన పెనుగంచిప్రోలు మాజీ ఎం.పి.పి.గూడపాటి

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండల మాజీ ఎం పీపీ గూడపాటి శ్రీనివాసరావు. మాజీ ఎంపీటీసీలు బుతుకూరి శ్రీనివాస రెడ్డి , సయ్యద్ షాబుద్దీన్. జనసేన ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను సమక్షంలో మాజీ ఎంపీపీ గూడపాటి శ్రీనివాసరావు, ముక్త్యాల గ్రామానికి చెందిన షేక్ నాగుల్ మీరా. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి సోమవారం జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి జగ్గయ్యపేట నియోజకవర్గంలో గ్రామ స్థాయిలో జనసేన పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్లి , బలోపేతం చేయాలని ఉదయభాను అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట జనసేన నాయకులు షేక్ సత్తార్ , కోట గోపి చంద్ , మీసాల వాసు పాల్గొన్నారు.

మద్యం షాపులు తొలగించాలి వినతి

విశాలాంధ్ర- కంచికచర్ల: మండల కేంద్రమైన కంచికచర్లలో విద్యాసంస్థలు, దేవాలయాలు, జననివాసల మధ్యలో ఏర్పాటు చేస్తున్న, ఏర్పాటైన మద్యం దుకాణాలను తక్షణం తొలగించాలంటూ ఆందోళనలు ప్రారంభమయ్యాయి. కంచికచర్లలో జనావాసాలు, విద్యా సంస్థల మధ్య ఉన్న సాయి దుర్గా వైన్స్ మద్యం షాపు అక్కడ నుంచి తొలగించాలని కోరుతూ స్థానిక తహసీల్దార్, ఎక్సైజ్, పోలీస్ అధికారులకు, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి సోమవారం విద్యాసంస్థల యాజమాన్యలు, పౌరసంఘాలు, ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకులు వినతి పత్రాలు అందజేశారు. కంచికచర్లలోని హీరో హోండా షోరూం, శ్రీ చైతన్య, సంస్కృతి స్కూల్, కేవీఆర్ పారామెడికల్ విద్యాసంస్థలు , జన సంచార కూడలిలో మద్యం షాపులు నిర్వహించరాదని పట్టణ పౌర సంఘాల నాయకులు కుర్రా పద్మ, విద్యాసంస్థల యాజమాన్యం కె.వి కృష్ణ, సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ రమేష్, హుస్సేన్, ఎస్ఎఫ్ఐ, సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. సోమేశ్వరరావు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి. గోపినాయక్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల, కళాశాలకు వెళ్లే విద్యార్థులు వందల సంఖ్యలోఈ కూడలి మీదుగా వెళ్లి వస్తుంటారని ఇటువంటి చోట మద్యం షాపులు ఏర్పాటు చేయడం మంచిదికాదన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేసే ప్రదేశంలో మద్యం షాపు ఏర్పాటు చేయకుండా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా జుజ్జూరు రోడ్డు, అక్షర విద్యాసంస్థలు, నాగేంద్ర స్వామి దేవాలయ సమీపంలో మరొక మద్యం షాపు ఏర్పాటును వ్యతి రేకిస్తూ అక్షర స్కూల్ యాజమాన్యం, ఏకత్వ స్కూల్ యాజమాన్యం, నాగేంద్ర స్వామి దేవాలయ అర్చకు లు, స్థానికులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ఫిర్యాదు చేశారు.నిత్యం పాఠశాల, కళాశాలల విద్యార్థుల, భక్తులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మద్యం దుకాణాలు ఏర్పాటు చేస్తే విద్యార్థులపై దుష్ప్రభావం చూపుతుందని, మహిళలు వచ్చే పోయే మార్గంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని, తక్షణం మద్యం షాపు ఏర్పాటు చేయరాదంటూ అక్షర స్కూల్, ఏకత్వ స్కూల్ ప్రిన్సిపాల్సు, నాగేంద్ర స్వామి దేవాలయ అర్చకులు,స్థానికులు పలువురు సోమ వారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు కాపీలను నందిగామ ఆర్డీవో, కంచికచర్ల సిఐ, ఎస్సై, ప్రొహెబిషన్ సీఐ లకు అందజేశారు. అధికారులు తమ వినతులపై సానుకూలంగా స్పందించి మద్యం షాపులను పాఠశాలలు, కళాశాలలు, దేవాలయాలు జనావాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

పంచాయతీకి సచివాలయం అనుసంధానం చేయాలి

విశాలాంధ్ర- కంచికచర్ల: గ్రామ పంచాయతీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటుచేసి ఆ సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలని, గత ప్రభుత్వం గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రతి సచివాల యంలో 11 మంది ఉద్యోగులను నియమించి వారిపైన సరైన పర్యవేక్షణ, నియంత్రణ లేక తీవ్ర గందరగోళంగా తయారైంది.చాలా గ్రామపంచాయతీలలో రెండు నుంచి ఐదు సచివాలయాలు ఏర్పాటు చేశారు. అవసరం కంటే మించి ఉద్యోగులు ఉన్నందున వారికి పని లేకుండా పోయింది.అంతే కాకుండా వారికి జీతాలు ఇచ్చేది ఒకరు, పని చేయాలని ఆదేశించేది ఇంకొకరు. హాజరు చూసేది మరొకరు, పనితీరు విశ్లేషించేది వేరొకరు. కావునా వాటిలో పని చేసే ఉద్యోగులు ఎవరి ఆదేశాలు పాటించాలో తెలియని పరిస్థితిలో ఉన్నారు. ఈ వ్యవస్థ పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకంగా చట్ట వ్యతిరేకంగా రూపకల్పన జరిగింది. దీనికి పరిష్కారంగా గ్రామ పంచాయతీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి ఆ సచివాలయంలో పనిచేసే సిబ్బందిని గ్రామపంచాయతీ ఆధీనంలో ఉంచాలని గత మూడు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్, రాష్ట్ర సర్పంచుల సంఘం జిల్లా, రాష్ట్ర కమిటీలు, మా వ్యవస్థాపక అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో గత రాష్ట్ర ప్రభుత్వానికి అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించినా, పోరాటాలు, ఉద్యమా లు చేసినా ఫలితం లేకుండా పోయింది. నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ , జిల్లా కలెక్టర్ ద్వారా గ్రామ పంచాయతీకి ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి ఆ సచివాలయ సిబ్బందిని గ్రామ పంచాయతీకి అనుసంధానం చేయాలని వినతిపత్రం ఇచ్చినా ఉమ్మడి కృష్ణ జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గోలి వసంత కుమార్, పేరకలపాడు సర్పంచ్ మన్నె సాత్విక.

ముగిసిన ఏఐజీసీవీ రాష్ట్ర మహాసభలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక రెండు రోజులపాటు కౌతా పూర్ణానందం కళావేదికపై నిర్వహిస్తున్న 13వ రాష్ట్ర మహాసభలు సోమవారంతో ముగిసాయి. చైతన్య వేదిక అధ్యక్షుడు కోట వేంకటేశ్వరరెడ్డి నేతృత్వంలో చింతకాయల చిట్టిబాబు, బోడి ఆంజనేయరాజుల నిర్వహణలో మహాసభల ఆహ్వాన కమిటీ సభ్యులు సమావేశంలో మాట్లాడుతూ పద్మశ్రీ ఘంటసాల 25 అడుగుల కాంస్య విగ్రహాన్ని అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలని, ఎన్టీఆర్‌కు భారతరత్న ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేయాలనే విషయాలపై ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ ప్రసంగించారు. రాష్ట్ర మహాసభల కార్యదర్శి నివేదికను అధ్యక్షుడు కోట వెంకటేశ్వర రెడ్డి సభలో ప్రవేశపెట్టారు. నవంబరులో రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు విజ్ఞప్తులపై మహాసభలను జాతీయస్థాయిలో 2 రోజులు పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సభలో జివి రంగారెడ్డి, కె వి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి....

అదే వేదికపై రెండు రోజులపాటు చలనచిత్రాలలో ఘంటసాల పాడిన, స్వరం సమకూర్చిన భక్తి గీతం, యుగళ గీతం, విషాద, విరహ గీతాలతో జరిగిన సినీ సంగీత విభావరి శ్రోతల హృదిని మీటుతూ సాగింది. డేవిడ్ రాజు, కారుమంచి రాజు, జివి రంగారెడ్డి, శ్యాంప్రసాద్, బిఎస్ఎన్ఎల్ శ్రీనివాస్, మల్లీశ్వరి, పుత్తూరు పద్మ, మంగరాజు, మురళి, దయామణి, చైతన్యకుమార్ తదితరులు మాధుర్యాన్ని పంచుతూ పాడి వినిపించారు.